# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 14-9-2019 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 42 పేజీలు 8 వెల: రూ.1/-


## ఎల్‌సీఏ తేజస్ ల్యాండింగ్ పరీక్ష విజయవంతం

హైదరాబాద్, సెప్టెంబర్ 13: స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్(ఎల్‌సీఏ) యుద్ధ విమానం తేజస్‌ను ఇవాళ విజయవంతంగా పరీక్షించారు. ఎల్‌సీఏ తేజస్‌ను త్వరలో నేవీలో ప్రవేశపెట్టనున్నారు. దీన్ని యుద్ధ నౌకపై వినియోగిస్తారు. దానికి ముందు ఇవాళ తేజస్‌కు అరెస్టెడ్ ల్యాండింగ్ పరీక్ష నిర్వహించారు. డీఆర్‌డీవో, ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఈ యుద్ధ విమానాన్ని అభివృద్ధి చేశాయి. స్వల్ప దూరం నుంచే తేజస్‌ను ల్యాండ్ చేయడం ముఖ్యమైన అంశం. అయితే ప్రస్తుత పరీక్షలో తేజస్ ఆ సామర్థ్యాన్ని ప్రదర్శించినట్లు నిపుణులు చెప్పారు. గోవాలోని టెస్ట్ సెంటర్‌లో తేజస్‌ను పరీక్షించారు.

### అభివృద్ధిలో..

# ప్రజలందరూ భాగస్వాములుకావాలి



గ్రామప్రణాళికలో భాగంగా హుజూర్ నగర్ నియోజకవర్గం మల్లపల్లిలో నర్సరీని పరిశీలించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి.

### - డ్రైనేజీ వ్యవస్థ మెరుగుకై స్వచ్ఛందంగా ముందుకురావాలి
### - మొక్కల పెంపకంలో గ్రామాలు పోటీపడాలి
### - మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ) : గ్రామాల అభివృద్ధిలో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐక్యంగా అందరం కలిసి ముందుకెళితే గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుకోవచ్చని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి పర్యటిస్తున్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 30 రోజుల గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక అమలుపై పరిశీలించారు. మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మట్టపల్లి గ్రామంలో ఉన్న నర్సరీని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...గ్రామ పంచాయితీ ల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా రూపొందించిన కార్యక్రమం ఇదన్నారు. గ్రామాల అభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి చేయాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమన్నారు. గ్రామాల అభివృద్ధి కి ప్రతిఒక్కరూ చేయూతనందించాలని, డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడం కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. మొక్కల పెంపకంలో గ్రామాలు పోటీ పడాలని సూచించారు. మెరుగైన సమాజం కోసం మొక్కల పెంపకం అనివార్యమని, మానవాళి మనుగడకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన మహత్తరమైన కార్యక్రమమే హరితహారం అన్నారు. హరితహారం విజయవంతం చేయడంలో మహిళల తోడ్పాటు ఇతోధికంగా ఉండాలన్నారు. ఖాళీ ప్రదేశంలో చెట్లను పెంచేందుకు యువత నడుంబిగించాలని, ఆరోగ్యమైన సమాజం నిర్మించడ మే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమన్నారు. గ్రామ పంచాయ తీల అభివృద్ధి కోసమే కొత్తగా ఏర్పాటువుతున్న కమిటీలు కమిటీలలో ఉండేవారు గ్రామాల అభివృద్ధి కోసం పాటు పడాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి వెంట టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శానంపూడి సైదిరెడ్డి, ఇతర టీఆర్ఎస్ నాయకులు, అధికారులు ఉన్నారు.



రాజ్‌భవన్‌లో గురువారం హిమాచల్ గవర్నర్ దత్తాత్రేయను సన్మానించిన తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన

## నేడు లోక్ అదాలత్

హైదరాబాద్,సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ): కోర్టుల్లో నలుగుతున్న పలు కేసులను రాజీ కుదుర్చుకునేందుకు వీలుగా సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎస్.స్వాతిరెడ్డి తెలిపారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని కోర్టుల్లో లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నామన్నారు. హైదరాబాద్ జిల్లాలోని అన్ని బెంచ్‌ల్లో అదాలత్‌ను నిర్వహిస్తామని, ఇరు పక్షాలకు చెందిన కక్షిదారులంతా ఈ అదాలత్‌కు హాజరై రాజీ కుదుర్చుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

## బీజేపీలోకి మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

హైదరాబాద్,సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ): మాజీ మంత్రి సుద్దాల దేవయ్య నేడో, రేపో బీజేపీలో చేరనున్నారు. టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా, అంతకు ముందు కరీంనగర్ జడ్పీ చైర్‌పర్సన్‌గా ఆయన సేవలు అందించారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో కొనసాగుతున్నారు. బీజేపీలో చేరికపై ఆయన ఇప్పటికే స్థానిక ఎంపీ బండి సంజయ్, రాష్ట్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఈ మేరకు ఆయన ప్రకటనచేస్తారని అంటున్నారు.

## హరితభవనాలపై 25 నుంచి సదస్సు

హైదరాబాద్,సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ): హరితభవనాలపై ఈ నెల 25 నుంచి 28 వరకు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్టు ఇండియన్ గ్రీన్‌బిల్డింగ్ కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. హరితగృహాలు, హరిత స్కూళ్లు, నెట్ జీరో బిల్డింగులు, సుందరమైన హరితనగరాలు, వాణిజ్య భవనాలు, హరిత హోటళ్లు తదితర అంశాలపై ఈ సదస్సులో అంతర్జాతీయ నిపుణులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వెల్లడించడంతోపాటు ఇప్పటికే ఈ విభాగంలో అనుసరిస్తున్న ఉత్తమ ప్రమాణాల గురించి వివరిస్తారు. ఈ సదస్సు సందర్భంగా హరిత వస్తువులపై ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను నిర్వహించడంతోపాటు ప్రత్యేక అవార్డులను అందజేయనున్నట్టు సీఐఐ-ఐజీబీసీ తెలిపింది. మనదేశంలో ప్రస్తుతం 700 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో హరిత భవనాలు, హరిత సూత్రాలకు అనుగుణమైన 5,400 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి.

# మధ్యప్రదేశ్‌లో విషాదం

### - గణేష్ నిమజ్జనానికి వెళ్లి 11మంది మృతి
### - గాలింపు చర్యలు ముమ్మరం చేసిన సహాయక బృందాలు



మధ్యప్రదేశ్ గణెళిశ్ నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుని పలువురు మృతి చెందగా గాలింపు చేపట్టిన దృశ్యం

భోపాల్, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : మధ్యప్రదేశ్‌లో గణెళిష్ నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది... 11 మంది జలసమాధి అయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. భోపాల్ సమీపంలోని ఖట్లాపుర ఘాట్ దగ్గర వినాయక నిమజ్జనానికి బోటులో వెళ్లారు.. బోటు నీళ్లలోకి వెళ్లిన తర్వాత ఒక్కసారిగా మునిగిపోయింది. ఈ ఘటనలో 11 మంది మృతిచెందగా.. మరో ఐదుగురు ప్రాణాలతో బయటపడ్డారు. శుక్రవారం తెల్లవారుజామున 4.30 సమయంలో ఖట్లాపుర ఘాట్ దగ్గర ఈ ప్రమాదం జరిగింది. గణెళిష్ నిమజ్జనం కోసం 16 మందిని తీసుకెళున్న బోట్ ఒక్కసారిగా మునిగిపోయింది. వెంటనే గజ ఈతగాళ్లు స్పందించి ఐదుగురిని కాపాడారు. మిగతా వారిని కాపాడలేకపోయారు. మొత్తం 11 మృతదేహాలను వెలికి తీశారు. ఇంకా ఎవరైనా నీటిలో ఉండిపోయారా అన్న అనుమానంతో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. 40మంది పోలీసులు, గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్ బృందం ఘటనా స్థలంలో సహాయక చర్యలు నిర్వహించారు. ఈ ఘటనపై మధ్యప్రదేశ్ మంత్రి పీసీ శర్మ తీవ్ర దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు. ఇది దురదృష్టకరం అన్నారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించారు. ఈ ప్రమాదంపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు. 11మంది చనిపోవడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అప్పటివరకు ఆనందంగా గడిపిన వారు.. ఇంతలోనే ప్రమాదం బారిన పడి చనిపోవడం తీవ్ర విషాదం నింపింది.

# రెండోరోజూ భారీగా విగ్రహాల రాక

### కొనసాగిన నిమజ్జనంతో ట్రిఫిక్ చిక్కులు
### ట్రాఫిక్ ఆంక్షలు ఎత్తేసామన్న పోలీసులు

హైదారాబాద్,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): వినాయక నిమజ్జనం కారణంగా హైదరాబాద్ మహానగరంలో భారీగా ట్రాఫిక్‌స్తంభించింది. శుక్రవారం నాటికి కూడా నిమజ్జనం పూర్తి కాకపోవడంతో ట్యాంక్‌బండ్ చుట్టూ కిలోమీటర్ల పొడవునా వాహనాలు నిలిచిపోయాయి. రెండోరోజూ భారీగా విగ్రహాలు ట్యాంక్‌బండ్ వైపు నిమజ్జనానికి తరలి రావడంతో ట్రాఫిక్ చిక్కులు ఏర్పడ్డాయి. ట్యాంక్‌బండ్, ఖైరతాబాద్, లోయర్ ట్యాంక్ బండ్, తెలుగు తల్లి ఫ్లై ఓవర్, రాణిగంజ్, సికింద్రాబాద్, సంగీత సర్కిల్, బేగంపేట్, జూబ్లీహిల్స్, మాదాపూర్ ప్రాంతాల్లోవంటి ప్రధాన మార్గాల్లో వాహనాలు నెమ్మదిగా కదలడంతో ఆఫీసుకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నిమజ్జనం నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్‌ను ఎత్తివేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఇంకా ఐదు వందలకు పైగా విగ్రహాలు నిమజ్జనం చేయాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ట్రాఫిక్ సమస్య నేటి సాయంత్ర వరకూ కొనసాగనుందని పోలీసులు తెలిపారు. దీని కారణంగా నగరంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కాగా ఇప్పటి వరకు రెండు వేలకు పైగా విగ్రహాలు గంగఒడికి చేరినట్లు అధికారులు తెలిపారు. ఇదిలావుంటే వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని అడిషనల్ సీపీ అనిల్ కుమార్ వెల్లడించారు. ఇంకా 2 వేలు విగ్రహాలు నిమజ్జనం కావాల్సి ఉందన్నారు. మరో మూడు నుంచి నాలుగు గంటల్లో వినాయక నిమజ్జనం పూర్తవుతుందన్నారు. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు ఎత్తి వేశామన్నారు. అన్ని ఫ్లై ఓవర్లపై సాధారణ వాహనాలకు అనుమతిస్తున్నామని అనిల్ కుమార్ తెలిపారు. తెలుగు తల్లి ఫ్లైల ఓవర్, బేగం పేట్, మాసబ్ ట్యాంక్ ఫ్లై ఓవర్ పై యథావిధిగా వాహనాలను అనుమతిస్తున్నామని తెలిపారు. పాత బస్తీలో కూడా ట్రాఫిక్ ఆంక్షలు ఎత్తి వేశామన్నారు. సెక్రెటేరియట్ నుంచి ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ వైపు వెళ్లే వాహనాలను కూడా అనుమతిస్తున్నామని పేర్కొన్నారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపడుతున్నామన్నారు. జియో ట్యాగింగ్ ద్వారా ఇంకా మిగిలిన విగ్రహాలను వేగంగా తరలిస్తున్నామన్నారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ తెరయుగళి మోడ్చి కాలిచెడ
వరగుణుడు 'గాడిచర్ల' వంశాంకురమౌ
'హరిసర్వోత్తము' రావును
పెరవారును గూడ మెచ్చె ప్రియతమ నేతన్

( సెప్టెంబర్ 14 గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతి..)

-రాధశ్రీ

సెల్: 9494481210



### నన్ను గవర్నర్‌గా నియమించడం..
## తెలంగాణకు దక్కిన గౌరవం

### - యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న గవర్నర్ దత్తాత్రేయ

యాదాద్రి, సెప్టెంబర్13(అర్ఎన్ఎ) : నన్ను హిమాచల్ ప్రదేశ్ గౌవర్నర్‌గా నియమించడం తెలంగాణకు కేంద్రం ఇచ్చిన గౌరవమని హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ దత్తాత్రయేయ అన్నారు. గవర్నర్‌గా ప్రమాణం స్వీకారం చేసిన అనంతరం దత్తాత్రేయ మొదటిసారిగా తెలంగాణకు విచ్చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గవర్నర్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. పూజ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తనను గవర్నర్‌గా నియమించడమనేది పుణ్యఫలంగా భావిస్తున్నట్లు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా యాదాద్రి స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, నన్ను గవర్నర్‌గా నియమించడమనేది తెలంగాణకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానన్నారు. యాదాద్రి ఆలయం దేశంలో ప్రముఖమైన పుణ్యక్షేత్రంగా విరసిల్లాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ అనేది ఎన్నో శక్తిపీఠాలున్న గొప్ప ఆధ్యాత్మిక కేంద్రమని, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక కేంద్రాలను లింక్ చేసి టూరిజం అభివృద్ధికి తోడ్పడతానన్నారు. హిమాచల్ ప్రదేశ్ అనేది గొప్ప దేవభూమి అని, వీరభూమి అన్నారు.

# దక్షిణాదిని టార్గెట్ చేసిన ఉగ్రవాదులు

### - కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో భద్రత బలగాలు అప్రమత్తం
### - తీర ప్రాంతాల భద్రత మరింత కట్టుదిట్టం
### - శ్రీహరి కోట షార్‌లో హైఅలర్ట్

హైదరాబాద్, సెప్టెంబం13(ఆర్ఎన్ఎ) : దక్షిణాది తీర ప్రాంతాల గుండా ఉగ్రమూకలు దేశంలోకి చొరబడే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో భద్రత బలగాలు అప్రమత్తమయ్యాయి. తీర ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసి అదనపు బలగాలను మోహరిస్తున్నారు. ఇక, భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోను హైఅలర్ట్ ప్రకటించారు. ఉగ్ర కదలికల హెచ్చరికలతో సీఐఎస్ఎఫ్ దళాలు మరింత అప్రమత్తమయ్యాయి. షార్ కేంద్రం వద్ద 50 కిలోమీటర్ల మేర తీరం ఉండటంతో గస్తీ ముమ్మరం చేశారు. అదనపు బలగాలను మోహరించి, వాహనాల ద్వారా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. షార్ పరిసరాల్లోని అడవుల్లో కూంబింగ్ నిర్వహించి అదనపు విధులు నిర్వహిస్తున్నాయి.కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచిన అధికారులు, షార్ మొదటి, రెండు గేట్ల వద్ద సాధారణ రోజుల కన్నా భద్రతను మరింత పెంచారు. షార్‌కు వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ తీరంలో తిరిగే పడవలపై నిఘా ఉంచారు. శ్రీహరికోట మెరైన్ పోలీసు స్టేషన్ సిబ్బంది తీర ప్రాంత గ్రామాల్లో పర్యటిస్తూ.. కొత్తవారి వివరాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తీర ప్రాంతవాసులకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. తీరంలో తిరిగే పడవలు, మత్స్యకారుల వివరాలను సీఐఎస్ఎఫ్, మెరైన్ పోలీసులు సేకరిస్తున్నారు. కొత్తగా పడవలు వచ్చినా, అనుమానం వచ్చినా వాటిని స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. శ్రీహరికోట పరిసర ప్రాంతాల్లో కేంద్ర పారిశ్రామిక దళాలు కూబింగ్ నిర్వహిస్తున్నాయి. ఎన్నడూ లేనంతగా పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశారు. అలాగే శ్రీహరికోట సమీపంలోని వేనాడు దర్గాపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రస్తుతం నెల్లూరు స్వర్ణాల చెరువులో రొట్టెల పండగ సందర్భంగా వేనాడుకు వేలాదిగా జనం వస్తున్నారు. ఇక్కడ కూడా భద్రత చర్యలు చేపట్టి, ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టారు.

# అందుకు ఎవరిని అంటాం?

నేటినిజం
శనివారం 14-9-2019

విషాదం అనేది ఒక కావ్యం. మనిషి విషాదంలో ఉ ంటేనే మనసు తాత్వికతవైపు పరుగులు తీస్తుంది. విషాదం కూడా కొన్నిసార్లు అందంగానే ఉంటుంది. మధురమయిన రామాయణానికి వాల్మీకి విషాదమే కారణం. వ్యాసమహర్షి విషాదభావంతోనే భాగవతం ఉదయించింది. అర్జునుని విషాదయోగమే భగవద్గీతకు నాంది పలికింది. ఒక మనలోని విషాదం మాటను తలుచుకుంటే గుర్తువచ్చేది ప్రేమ. ప్రేమలో విషాదం ఆనందంగానే ఉంటుంది. విషాదం అంటే బాధ అనుకోవడం ఒక పిచ్చితనం. విషాదమే మధురం కదా? నవరసాల్లో కారం, చేదుతో పాటు మనసుకు విషాదం అంతే. విషాదం అంటే నూటికి తొంభై పాళ్ళు ప్రేమకు సంబంధించినదే. ఇక మిగిలిన జీవితానికి సంబంధించినది కేవలం బాధే తప్ప విషాదం కాదు. విషాదం అనేది ఒక తీవ్రభావం.

ఇక్కడ ఒక విషయం ఉంది విషాదం అనేది మనలోనే అంటే మనచేతుల్లోనే ఉంటుంది. మన పరిధిమేరకు మనం జీవిస్తూ, ఉన్నదానిలో ఆనందాన్ని వెదుక్కుంటుంటే విషాదమెందుకు ఉంటుంది. అలాగే మనతో పదిమంది మాట్లాడుతుంటే వారదిదరితోనూ కేవలం మాట్లాడి ఎవరి దోవను వారు చూసుకుంటే ఇక్కడ బాధనే ప్రశ్న ఉండదు. ఇక్కడొచ్చిన బాధల్లా ఒకటే లేనిది కావాలనుకోవడం, ఉన్నదంతా సొంతం కావాలనుకోవడం, నచ్చిన వ్యక్తి తనకు సొంతం కావాలనుకోవడం తోనే ఇన్ని వికారమయిన విషాదాలు వికృతంగా మనకు కనిపిస్తున్నాయి. అలాకాకుండా వెదుకులాటలో ఉన్న విషాదం, ప్రేమించిన వ్యక్తి ఎక్కడున్నా మనసులో ఉండటం ఒక మధురమయిన విషాదం, జీవితాన్ని మించిన విషాదం ఉండదు .స్వర్గానికి మించిన విషాదం ఉ ండదు. అవి మనసును మెలిపెట్టేవి. వాటిని మన చేతులారా మనం ఆహ్వానించుకుంటాం. అందుకు ఎవరిని అంటాం?

విషాదం బాధ కాదు. ఒక స్థితి. భాధను స్థిరం చేసే ఒకానొక భారమయిన స్థితి అంతే! ఆ స్థితిలోకి మనల్ని మనమే తోసుకుంటాము. ఎందుకిలా జరిగింది అనుకునేలోగానే మనల్ని మనమే కోల్పోయేస్థితికి చేరుకుంటాము. మనకు ధైర్యంలేదు. మనమీద మనకు అదుపు ఉండటం తప్పనిసరి. మనసు ఎటు వెలితే అక్కడికి మనిషి వెళ్లటమే మనం చేస్తున్న తప్పు. కానీ తప్పు ద్వారా వచ్చే విషాదం భరించలేనిది.

కానీ తప్పని తెలిసుకునీ మనల్ని మనం వివేకంతో భరించగలగడమే జీవితంలోని మధురమయిన విషాదం. వాతావరణంలోని పక్షులు, జంతువులు, ముందుగానే తమకు రాబోయే విషాదాన్ని పసిగట్టేస్తాయి. బయటెక్కడో జరిగే వాతావరణ ఉపయోగాలను, ఉపద్రవాలను మిగిలిన జీవజాలం గుర్తించినపుడు, వాటికి తగిన జాగ్రత్తలు తీసుకునేటప్పుడు మనలోని చెత్త ఆలోచనల్ని, తద్వారా రాబోయే విపరీత పరిణామాలను పసిగట్టి జాగ్రత్త పడలేమా? మనసు చెత్తకుండీ కాదు. ప్రతీదీ విసిరేయడానికి. మనసు ఒక పూలకుండీ. అందులో పూలు పూయాలే తప్ప, ముళ్ళు రాకూడదని తెలుసుకుంటే జీవితమంతా ఆనందమే!

# తదుపరి లక్ష్యం పాక్ ఆక్రమిత కశ్మీరేనా?

## ప్రధాని మోడీ, రావత్‌ల ప్రకటనలపై అనుమానాలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): వందరోజుల్లో చేసింది ట్రైలర్ మాత్రమే అని ప్రధాని అన్నారోజే... పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను క్రమించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ ప్రకటించారు. పివోకే తమ తదుపరి లక్ష్యం అని ఇప్పటికే హోంమంత్రి అమిత్‌షా,రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లు ప్రకటించారు. చర్య అంటూ ఉంటే పివోకే పైనే అని స్పష్టం చేశారు. ఈ దశలో రావత్ చేసిన ప్రకటనను తక్కువగా చేసి చూడరాదు. అవినీతి, బెదిరింపుల్ని అంతం చేయడంతోపాటు అభివృద్ధిని పరుగులు పెట్టించడమే ఎన్డీఏ సర్కారు లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ వధకాల్ని విజయవంతంగా కొనసాగించడం దగ్గరుంచి ట్రిపుల్ తలాక్ రద్దు, జమ్మూకాశ్మీర్ విభజన లాంటి కీలక నిర్ణయాలెన్నో తీసుకున్నామన్నారు. వంద రోజుల పాలన కేవలం ట్రైలరేనని, అసలు సినిమా ముందుందని, రాబోయే రోజుల్లో దేశంలో మరిన్ని మార్పులు చోటుచేసుకుంటాయని ప్రధాని చెప్పారు. జార్ఖండ్ రాజధాని రాంచీలో గురువారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ చేసిన ప్రకటన చూస్తుంటే మరినని సంచలన నిర్ణయాలు ఉ ంటాయని అర్థం అవుతోంది. అవినీతిపై ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తున్నందుకే అక్రమార్కులు జైలుపాలవుతున్నారని, ఇంకొంత మంది బెయిల్పై బతుకుతున్నారని పరోక్షంగా కాంగ్రెస్ నేతలపై మోడీ విమర్శలు చేశారు. మొత్తంగా ఇప్పుడు ట్రైలర్ అన్న మాట వాడడం చూస్తుంటే భారీ నిర్ణయాలు ఉంటాయని భావిస్తున్నారు. అది పివోకే మీద దాడా లేక ఆర్థిక నేరాలపైనా అన్నది తేలనుంది. మరోవైపు పాక్ ఆక్రమిత కశ్మీరు (పీవోకే)ను స్వాధీనం చేసుకుని, భారత్‌లో అంతర్భాగం చేయడానికి సిద్ధమని ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ తెలిపారు. ఈ విషయంలో కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకే దేశంలోని సంస్థలు పనిచేస్తాయని చెప్పారు. పాక్ కబంధ హస్తాల నుంచి పీవోకేను స్వాధీనం చేసుకోవడమే భారత్ తదుపరి ఎజెండా అని పేర్కొన్నారు. కాగా, పాక్ ఆక్రమిత కశ్మీర్ కోసం కేంద్రం వద్ద ప్రత్యేక వ్యూహం ఉందని, దానిని బహిరంగంగా చర్చించకూడదని కేంద్ర మంత్రి, ఆర్మీ మాజీ జనరల్ వీకే సింగ్ చెప్పారు.

ఇక భారత్‌లో కశ్మీర్ అంతర్భాగమనీ, దేశంతో కలవడంపైనే కశ్మీర్ అభివృద్ధి ఆధారపడి ఉందని ప్రముఖ ఇస్లామిక్ సంస్థ జమియాత్ ఉలేమా-ఎ-హింద్ (జేయూహెచ్) తీర్మానించింది. మదరసాల్లో ఆధునిక విద్యను భాగం చేయాలని కోరుతూ మరో తీర్మానం చేసింది. కశ్మీరు అంశాన్ని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలిలో రాజకీయం చేయాలన్న పాక్ యత్నాలు బెడిసికొట్టాయని భారత విదేశాంగ ప్రతినిధి రవీష్ కుమార్ చెప్పారు.

# ప్రజల బలిదానాలను స్మరించుకోవడం తప్పా?

హైదరాబాద్, సెప్టెంబర్ 13:తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. ఖాసిం రజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న ఉ త్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్నప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాంను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్‌వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరఫున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచ కాలకు అడ్డూఅఉపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్ధం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొనవటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భా గంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందిం చేందుకు ప్రజలు సాయుధ పోరాటం

చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించుకోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యానికి వ్యతిరేకంగా భూమి కోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేంకాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసుచర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానిక స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లివిరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశుల మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగాగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు.

# టీఆర్ఎస్ అసంతృప్తులపై బిజెపి నజర్

## మెల్లగా ఆజ్యం పోస్తున్న కాషాయ నేతలు?

ఆదిలాబాద్,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): ఆదిలాబాద్ జిల్లా టిఆర్ఎస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. నిప్పులేనిదే పొగరాదన్న రీతిలో సాగుతోంది. దీనికితోడు ఇక్కడా బిజెపి చాపకిందనీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. టీఆర్ఎస్‌లో మంత్రులు, మాజీమంత్రులు అసంతృప్తి రాగం వినిపిస్తున్న క్రమంలో మాజీమంత్రి జోగు రామన్న కూడా అలకబూనిన వ్యవహారం ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆదిలాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జోగు రామన్న అజ్ఞాతంలోకి వెళ్లి కలకలం సృష్టించారు. మాజీమంత్రి జోగు రామన్న వ్యవహారం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది. కేసీఆర్ గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన జోగు రామన్న.. ఈ ప్రభుత్వంలోనూ అవకాశం వస్తుందని భావించారు. కాని మంత్రివర్గ విస్తరణలో అవకాశం దక్కలేదు. తొలిదశలో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డికి మాత్రమే చాన్స్ దక్కింది. విస్తరణలో కచ్చితంగా అవకాశం ఉంటుందనే నమ్మకంతో ఉ ండగా అదీ రోజుల చేజారింది. దీంతో అలకబూనిన రామన్న ఎవరికీ అందుబాటులోకి రాకుండా పోయారు. రామన్న అజ్ఞాతంలోకి వెళ్లడంతో ఆయన సొంత నియోజకవర్గమైన ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో కలకలం రేగింది. ఆయన నివాసం వద్ద ఓ కార్యకర్త కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. రామన్నకు మంత్రి పదవి రాకపోవడానికి కారణమంటూ.. టీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఇద్దరు కొట్టుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇక రామన్న కుటుంబ సభ్యులు మాత్రం మంత్రి పదవి రాకపోవడంతోనే రక్తపోటు పెరిగి అనారోగ్యానికి గురయ్యాడని చెప్పారు. అయితే ఆయన వ్యవహారంపై టీఆర్ఎస్ అధిష్టానం ఆరా తీస్తోంది. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో రామన్నకు చోటు దక్కక

పోవడంతో అలకబూనిన ఆయన అందుబాటులో లేకపోవడం తెలిసిందే. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లోనే ప్రత్యక్షమైన రామన్న.. తాను అనారోగ్య కారణంగానే అందుబాటులో లేనని చెప్పు కొచ్చారు. కాగా వ్యవహారంపై పార్టీ అధిష్టానం దృష్టిపెట్టింది. పరిస్థితిని చక్కదిద్దేందుకు టీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ రంగంలోకి దిగారు. జోగు రామన్నకు స్వయంగా ఫోన్ చేసి ఏం జరిగిందని తెలుసుకున్నట్లు సమాచారం. జోగు రామన్న అజ్ఞాతంలోకి వెళ్లిన అనంతరం ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న పరిణామాలపై నిఘావర్గాలు ప్రభుత్వానికి నివేదిక అందించాయి. తాజాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై నిఘావర్గాలు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. పార్టీ అంతర్గత పరిస్థితి, ఓ కార్యకర్త ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం, పార్టీ నాయకులు కొట్టుకోవడంతో పాటు, ఇతర నియోజకవర్గాల్లో తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు నివేదించినట్లు తెలిసింది.

# భద్రాద్రి వద్ద వదర తగ్గుముఖం

భద్రాచలం,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): భద్రాచలం ఏజెన్సీలో గోదావరి తగ్గుముఖం పట్టింది. గోదావరి ఒక్కసారిగా ఉ ప్పొంగడంతో రెండవ ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహించిన విషయం తెలిసిందే. 48 అడుగుల కంటే తక్కువగా గోదావరి ప్రవహిస్తున్న నేపథ్యంలో అధికారులు రెండవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. మండల కేంద్రమైన బూర్గంపహాడ్ వద్ద ప్రవహిస్తున్న గోదావరి కాస్త శాంతించింది. దీంతో సారపాక-బూర్గంపహాడ్ వెళ్లే ప్రధాన రహదారిపై చేరుకున్న వరద నీరు కాస్త తగ్గుముఖం పట్టడంతో రాకపోకలకు అంతరాయం తొలగిపోయింది. పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాల వద్ద గోదావరి స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. గోదావరి పెరగడం వలన నారచీరల ప్రాంతం పూర్తిగా నీటమునిగే ఉ ంది. గోదావరి తగ్గుముఖం పట్టడంతో పర్ణశాలకు రాకపోకలకు అంతరాయం తొలిగిపోయింది. పర్ణశాలకు వచ్చే భక్తులు గోదావరిలోకి దిగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# ముగ్గురు ఉగ్రవాదులు అరెస్టు

## - ఆయుధాలు సీజ్ చేసిన పోలీసులు

కథువా, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : దేశంలో ఉగ్రదాడులు జరిపేందుకు పాక్ కుట్రలు చేస్తోందన్న నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు ముగ్గురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. వారి నుంచి ఆయుధాలు, భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

జమ్మూకశ్మీర్ - పంజాబ్ సరిహద్దులో కథువా జిల్లాలోని లఖన్‌పూర్ వద్ద తనిఖీలు చేపట్టిన పోలీసులు ముగ్గురు ముష్కరులను అదుపులోకి తీసుకొని.. వారి నుంచి ఆరు ఏకే 47 తుపాకులను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసు వర్గాలు తెలిపాయి. లఖన్‌పూర్ వద్ద తనిఖీలు చేపడుతున్న సమయంలో ఓ ట్రక్కును పోలీసులు అడ్డుకున్నారు. తుపాకులతో పాటు పేలుడు సామగ్రి తరలిస్తున్న ఆ వాహనాన్ని సీజ్ చేశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు తర్వాత భారత్‌లో దాడులకు పాక్ ముష్కరులు కుట్రలు చేస్తున్నారు. సరిహద్దు ద్వారా కశ్మీర్‌లోకి చొరబడి దాడులకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాది అసిఫ్ మక్బుల్ భట్‌ను సైన్యం హతమార్చిన మరుసటి రోజే ముగ్గురు ఉగ్రవాదులు పోలీసుల చేతికి చిక్కారు.

# గులాబీ కోటలో ఏం జరుగుతోంది?

## అసంతప్త పరిస్థితులపై సర్వత్రా చర్చ

## మెల్లగా గళం విప్పుతున్ననేతలు

హైదరాబాద్,సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ): రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ టీఆర్ఎస్ పార్టీలో కొద్దిపాటి కలకలం రేపిన సంగతి తెలిసిందే. తమకు కేబినెట్ బెర్త్ దక్కకపోవడంపై పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నట్టుగా వార్తలు వెలువడ్డాయి. ఈటెల గులాబీ ఓనర్లం అన్న దగ్గరి నుంచి మెల్లగా లుకలుకలు బయట పడుతున్నాయి. కెటిఆర్, హరీష్ రావులు రంగంలోకి దిగి బుజ్జగింపులకు తెరదీసినా, ఇది ఎంతవరకు అన్న ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది. టులాబీ కోటలో ముళ్లు గుచ్చుకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బిజెపి గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. మంత్రివర్గ విస్తరణ ఒక్కటే కారణం కాదని తెలుస్తోంది. దీనికి మించిన అసంతృప్తి టిఆర్ఎస్ నేతలను వేధిస్తోంది. అయితే మంత్రివర్గ విస్తరణ తరవాత ఉ న్నట్టుండి ఒక్కసారిగా అసంతృప్తి చెలరేగింది. దీనిని టిఆర్ఎస్ కొట్టి పారేస్తున్నా, నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాల్లో ఎల్లకాలం ఒకేలా ఉంటారని అనుకోవడానికి లేదని అంటున్నారు. తాము కూడా గులాబీ ఓనర్లమేనంటూ ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఇదే క్రమంలో సాంస్కృతిక సారథి మాజీ ఛైర్మన్ రసమయి బాలకిషన్ కూడా ఈటల వ్యాఖ్యలను సమర్థించడం.. మంత్రివర్గ విస్తరణ తరువాత మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, డిప్యూటీ మాజీ సీఎం రాజయ్య ధిక్కార స్వరాన్ని వినిపించడం సంచలనం సృష్టించింది. ఈ క్రమంలోనే మాజీ మంత్రి జోగు రామన్న కూడా అలకబూని అజ్ఞాతంలోకి వెళ్లడంతో కేటీఆర్ ఆయనకు ఫోన్ చేసి భవిష్యత్‌పై భరోసా ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.మొత్తంగా ఈ పరిస్థితిని బిజెపి జాగ్రత్తగా గమనిస్తోంది. తనకు మంత్రి పదవి ఇస్తానని సీఎం కేసీఆర్ మాట తప్పారంటూ మాజీ హోం మంత్రి నాయిని నరసింహారెడ్డి చేసిన వ్యాఖ్యలు టీఆర్ఎస్ అధిష్టానాన్ని ఇరకాటంలోకి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే పలువురు టీఆర్ఎస్ సీనియర్ నేతలు పార్టీని వీడతారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతు ంది. దీంతో కొందరు నేతలు మీడియాకు ముందుకు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా పారట్‌ఈ వీడుతారంటూ ప్రచారం జరిగింది. అయితే తాను టీఆర్ఎస్ పార్టీ నాయకుడినని పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేశానని గుర్తు చేసిన ఆయన తాను టీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. పార్టీ మారతా నంటూ సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని కోరారు. అలాంటి ప్రచారం చేసే వారిపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. తనకు సీఎం కేసీఆర్‌పై పూర్తి విశ్వాసం ఉందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంత్రి పదవి రానందకు అసంతృప్తి లేదని చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం మానుకోవాలని సూచించారు. తాను ఎవరిని నమ్ముతానో వారితోనే చివరి వరకు ఉంటానని తెలిపారు. మంత్రివర్గ ఏర్పాటుపై తాను అసంతృప్తితో ఉన్నట్టు వచ్చిన వార్తల్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీకి పదవుల కోసం రాలేదని అన్నాం . సీఎం కేసీఆర్ నాయకత్వంపై పట్ల నమ్మకంతోనే టీఆర్ఎస్‌లో చేరానని తెలిపారు. టీఆర్ఎస్‌లో చేరిన నాటి నుంచి నియోజకవర్గ అభివృద్ధి కోసమే కృషి చేస్తున్నట్టు చెప్పారు. పదవుల కన్నా పార్టీని బలోపేతం చేయడంపై తన దృష్టి ఉందని పేర్కొన్నారు. సీఎం ఆశీస్సుల వల్లే తన కుటుంబానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి దక్కిందని అన్నారు. తను అనని మాటలు అన్నట్లుగా ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అలాగే మాజీ మంత్రి రాజయ్య, నాయినిలు కూడా ఇప్పటికే బాహాటంగా విమర్శలు చేశారు. దీనిని కెసిఆర్ పెద్దగా వట్టించుకోకున్నా, కెటిఆర్ మా÷-తరం ఆరా తీస్తున్నారు. మొత్తంగా గులాబీకోటలో ఏదో

# ఇందూరులో కలకలం రేపుతున్న షకీల్ వ్యవహారం

## ఎక్కడ చూసినా రాజకీయంగా ఇదే చర్చ

## పార్టీ మారడం ఖాయమంటున్న అనుయాయులు?

నిజామాబాద్,సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ): నిజామాబాద్ జిల్లా బోధన్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్ మహ్మద్ వ్యవహారం ఇప్పుడు రాజకీయంగా దుమారం రేపుతో ంది. ఆయన బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్‌ను కలవడం రాజకీయంగా చర్చ సాగుతోంది. నిజామాబాద్‌లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్‌గా మారింది. ఎక్కడ నలుగురు కలసినా టిఆర్ఎస్ వ్యవహారాలపై మాట్లా_డుతు న్నారు. హైదరాబాద్‌లో నిజావ ాబాద్ బీజేపీ ఎంపీ అర్వింద్‌ను కలవడంపై నకీల్ వివరణ ఇచ్చారు. అయినా ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు మాత్రం ఏదో ఉందన్న తీరులో మాట్లా డుతున్నారు. మంత్రివర్గంలో తనకు చోటు కల్పించకపోవడంతో అసంతృప్తితో ఉన్న షకీల్.. గురువారం అర్వింద్‌తో గంటపి ాటు చర్చలు జరపడం కలకలం రేపింది. షకీల్ తనను కలిసిన విషయాన్ని వెల్లడిస్తూ ఫొటోను ఎంపీ అర్వింద్ సోషల్ మీడియా లో పోస్ట్ చేయడంతో ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. షకీల్ బీజేపీలో చేరనున్నట్లు మీడియాలో వార్తలు వెలువడ్డాయి. ఇప్పటివరకు ఇతర పార్టీల ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లో చేరడమే తప్ప.. టీఆర్ఎస్ ఎమ్మెల్యే మరో పార్టీవైపు చూడ టం జరగని నేపథ్యంలో అర్విం ద్‌తో షకీల్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై షకీల్ కూడా స్పందించారు. తను సాధారణంగానే ఎంపితో భేటీ అయ్యానని వివరణ ఇచ్చుకు న్నారు. అయితే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేయ డంతోపాటు పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న తనకు.. వివిధ కారణాలు చెప్పి మంత్రి పదవి ఇవ్వకపోవడంతో కేడర్ అసంతృ ప్తిగా ఉందని కొందరితో అంటు న్నట్లు సమాచారం. వివిధ సమీకరణాల్లో భాగంగా తాను బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నట్లు పేర్కొన్నారు. బోధన్ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాన ని, రాష్ట్రంలో ఎమ్మెల్యేగా గెలిచిన ఏకైక మైనారిటీ నేతగా ఉన్నానని, ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కవిత ఓటమిపాలైనా.. తన నియోజకవర్గంలో ఆమెకు మెజా రిటీ తీసుకవచ్చానని అనుచ రుల తో తెలిపారు. అయినా.. ప్రతిసారీ మజ్లిస్ నేతలు అసదుద్దీ న్, అక్బరుద్దీన్‌ల పేర్లు చెప్పి తనకు మంత్రి పదవి నిరాకరి స్తున్నారని కొంత అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానిస్తున్నారు. టిఆర్ఎస్ నేతలు కూడా పెద్దగా దీనిపై స్పందించకున్నా రాజకీయ ంగా చైతన్యం కలిగిన జిల్లాలో ఏం జరుగుతుదో అన్న భావన ఉంది. ప్రధానంగా నిజాం షుగర్స్ విషయ ంలో షకీల్ విమర్శలు ఎదుర్కొం టున్నారు. పార్టీ కోసం ఎంతచేస నా పక్కన పెడుతు న్నారని కొం దరు అనుచరులు వాపోయారు. కార్యకర్తల కోరిక మేరకు త్వరలో నిర్ణయం తీసుకుంటారని, బీజేపీలో చేరికపై ఇప్పుడే ఏమీ చెప్పలేమన్నారు. అయితే మీడియా కథనాలతో టీఆర్ఎస్ అధిష్ఠానం అప్రమ త్తమైంది. ఆ పార్టీ ముఖ్యులు షకీల్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. జిల్లాకు చెందిన ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిని షకీల్ నివాసానికి పంపి.. చర్చలు జరిపారు. దీంతో సాయంత్రానికి షకీల్ మాట మార్చారు. తాను ఎట్టి పరిస్థితులో నూ టీఆర్ఎస్‌ను వీడేది లేదని ఎమ్మెల్యే షకీల్ అన్నారు. ఎంపీ అర్వింద్‌ను కలిసిన మాట వాస్తవ మేనని, అయితే బోధన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వా మ్యంతో చేపట్టిన ఒక పథకం ప్రారం భోత్సవానికి ఆయన్ను ఆ హ్వానిం చేందుకే వెళ్లానని తెలిపా రు. అభివృద్ధి పనుల గురించి మాట్లా డానన్నారు. అయితే మీడియా, సోషల్ మీడియాలో తాను పార్టీని వదిలేస్తున్నట్లుగా తప్పుడు ప్రచారం జరిగిందని, ఆ ప్రచారా న్ని తీవ్రంగా ఖండిస్తు న్నానని పేర్కొన్నారు. రాజకీయ ంగా తనకు సీఎం కేసీఆర్ గాడ్ ఫాదర్ అని, ఆయనతో 13 ఏళ్ల అనుబం ధం ఉందని తెలిపారు. కేసీఆర్ ఆశీస్సులతోనే రెండుసార్లు ఎమ్మె ల్యేగా గెలిచానన్నారు. మొ త్తంగా ఇప్పుడు షీకల్ వ్యవహారం జిల్లా లో చర్చనీయాంశంగా మారింది.

# పల్లెల అభివృద్ధికి కేసీఆర్ ప్రత్యేక దృష్టి

**– దీనిలో భాగంగానే 30రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం**
**– గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి**
**– రాష్ట్ర వ్యాప్తంగాప్రతి ఏటా రూ. 339 కోట్లు ఇస్తోంది**
**– ప్రతి గ్రామానికి ఒక ట్రాక్టర్ ఇవ్వాలని సీఎం నిర్ణయించారు**
**– కాళేశ్వరం ద్వారా తెలంగాణ సస్యశ్యామలం అవుతుంది**
**– పంచాయతీరాజ్ వాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

వరంగల్ రూరల్, సెప్టెంబర్ 13(నేటినిజం ప్రతినిధి) : గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారని, దీనిలో భాగం గానే 30రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమల్లోకి తీసుకొచ్చారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. 30రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా వరంగల్ రూరల్ జిల్లా గీసుగొండ మండలం మరియపురంలో గ్రామసభకు ముఖ్యఅతిథిగా ఎర్రబెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మరియపురం గ్రామాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తున్న సర్పంచ్ అల్లం బాలిరెడ్డికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. మరియపురం నాకు కొత్తగా ఎన్నో విషయాలను నేర్పిందని, ఇప్పటి నుంచి ఎక్కడికి వెళ్లినా మరియపురం గురించే చెబుతానన్నారు. సీఎం కేసీఆర్ గత ఐదేళ్లలో సవాలుగా తీసుకుని ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపట్టారని, .50ఏళ్ళ నుంచి పూర్తి కానీ... ఇంటింటికీ తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే కార్యక్రమాలను పూర్తి చేశామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ శుద్ధమైన మంచి నీరు అందిస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా ఇలా చెయ్యని విధంగా తెలంగాణలో అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. తెలంగాణను సస్యశ్యామలం చేసేలా బృహత్తరమైన కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశామని తెలిపారు. రాబోయే కాలంలో ప్రతీ ఎకరాకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఆసరా పింఛన్లతో 40 లక్షల కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు సీఎం కేసీఆర్, ఇప్పుడు గ్రామాల సమగ్ర వికాసం కోసంసర్పంచ్ పదవి ఎంతో గొప్ప అవకాశం కల్పించారన్నారు. సర్పంచులు సేవాభావంతో గ్రామాలను అభివృద్ధి చెయ్యాలని సూచించారు. మానాన్న 25 ఏళ్ళు సర్పంచ్ గా పనిచేశారని, ఆయన పేరుతోనే నేను ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. సీఎం కెసిఆర్ దయతో మంత్రి అయ్యానని, కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా శాఖను అప్పగించారన్నారు. మనఊరిని మనమే అభివృద్ధి చేసుకోవాలని, గ్రామాల్లో చెత్త, మురికి ఉండొద్దని సూచించారు. అందరం కలిసి శ్రమదానం చెయ్యాలని, ప్రతిగ్రామానికి జనాభా ప్రాతిపదికన కనీసం రూ.8 లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరికి రూ.1600 చొప్పున.. రాష్ట్ర వ్యాప్తంగాప్రతి ఏటా రూ. 339 కోట్లు ఇస్తోందని తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక ట్రాక్టర్ ఇవ్వాలని సీఎం కెసిఆర్ నిర్ణయించారని అన్నారు. పారిశుధ్యం కోసం దీన్ని వినియోగించుకోవాలని, .గ్రామాలలో పారిశుధ్యం కోసం గ్రామ సభలో చర్చించి నిబంధనలు అమలు చేయాలని అన్నారు. గ్రామాలకు అవసరమైన మొక్కలను పంపిణీ చేస్తామని, తెలంగాణ రాష్ట్రాన్ని హరిత రాష్ట్రంగా అభివృధిగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధి హామీ పథకంలో ఎన్నో రకాల పనులు చేసుకోవచ్చునని, గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకునేలా ఉపాధిహామీ పథకాన్ని వినియోగించుకోవాలని కేసీఆర్‌కు విజ్ఞప్తి చేసి మరియపురం గ్రామానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. ప్రతి మండంలో గ్రామాలను మంచిగా అభివృద్ధి చేసిన ముగ్గురు సర్పంచులకు సన్మానం చేస్తామని, గ్రామాలోని యువతను, మహిళలను అభివృద్ధిలో భాగస్వాములను చెయ్యాలని అన్నారు. రాష్ట్రంలోని మొత్తం గ్రామాలను మరియపురంగా తీర్చిదిద్దుకుందామని మంత్రి తెలిపారు. సర్పంచ్ అల్లం బాలిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో కశ్మీర్ అంతర్భాగమే

**– ఇండియన్ ముస్లీం లీడర్ జమాత్ ఉలేమ**

న్యూఢిల్లీ, సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ) : అంతర్జాతీయ వేదికలపై భారత్ పై పాకిస్తాన్ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టారు 'జమైత్ ఉలేమా ఎ హింద్' జనల్ సెక్రెటరీ, మాజీ ఎంపీ మహమ్మద్ మదానీ. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. భారత్ లో ఉన్న ముస్లింలు, భారత్ కు వ్యతిరేకంగా ఉన్నారని పాకిస్తాన్ పలు అంతర్జాతీయ వేదికలపై ప్రచారం చేస్తుందని అన్నారు. ఈ విషయాన్ని తాము ఖండిస్తున్నట్లు చెప్పారు. భారత్ లో తాముకూడా భాగమని దేశానికి వ్యతిరేకంగా ముస్లింలు పనిచేయరని అది పాకిస్తాన్ అవివేకమని అన్నారు.

కశ్మీర్ భారత్ లో భాగమని అన్నారు మహమ్మద్ మదాని. ముస్లింలు భారత్‌కు వ్యతిరేకంగా ఉన్నారన్న వాదాన్ని పాకిస్థాన్ అంతర్జాతీయంగా వినిపించాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. పాక్ చర్యలను తాము ఖండిస్తున్నామని ఆయన చెప్పారు. భారత్‌లో కశ్మీర్ అంతర్భాగమన్న తీర్మానాన్ని ఆమోదించినట్లు ఆయన తెలిపారు. దేశ భద్రత, సమగ్రత అంశంలో రాజీపడేదిలేదన్నారు. మేం భారతీయులమే, దానికి మేం కట్టుబడి ఉన్నామని జమాత్ ఉలేమా చీఫ్ తెలిపారు. భారత్‌లో పూర్తిగా కశ్మీర్ కలవడం వల్లే అక్కడ సంక్షేమం వెల్లువిరుస్తుందని అన్నారు. వార్షిక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు. ఇందుకుగాను బుధవారం 'జమైత్ ఉలేమా ఎ హింద్' తరపున రిజల్యేషన్ పాస్ చేశామని చెప్పారు. భారత దేశంలో శాంతిని భంగపరిచే చర్యలను తాము ఖండిస్తామని అన్నారు. ఇండియా తమ సొంతదేశమని తాము ఇందులో భాగమని తెలిపారు.

# కాంగ్రెస్ కీలక సమావేశం

## రాహుల్ గైర్హాజరు

న్యూఢిల్లీ,సెప్టెంబర్13 (ఆంఎన్ఎ): అక్టోబర్ 2వ తేదీన మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా వారంరోజుల పాటు నిర్వహించే కార్యక్రమానికి ప్రణాళికలను ఖరారు చేసేందుకు గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియా గాంధీ మెగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి ప్రియాంక గాంధీ సహా పార్టీకి చెందిన అగ్ర నాయకులంతా హాజరయ్యారు. కాగా, కాంగ్రెస్ మాజీ అధిపతి రాహుల్ గాంధీ మాత్రం సమావేశానికి గైర్హాజరయ్యారు.

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, అహ్మద్ పటేల్, గులాంనబీ ఆజాద్, జ్యోతిరాదిత్య సింధియా, ఎకె ఆంటొనీ, పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్, ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్, పుదుచ్చేరి ముఖ్యంత్రి నారాయణ సామి తదితరులు హాజయ్యారు. పార్టీ అధిపతిగా పగ్గాలు చేపట్టిన తర్వాత సోనియా గాంధీ నిర్వహిస్తున్న తొలి సమావేశం ఇది. సభ్యత్వం, శిక్షణా కార్యక్రమం వంటి అంశాలు ఈ కీలక సమావేశ అజెండాలో ఉన్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ మెంబర్‌సిప్ డ్రైవ్‌పై దృష్టి పెట్టింది. దీనిని విజయవంతం చేయడానికి ప్రతి రాష్ట్ర యూనిట్‌కు లక్ష్యాలు పెట్టింది.

దేశవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 'ప్రేరకుల'ను నియమించేందు పార్టీ ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. తద్వారా ప్రజలను పెద్ద సంఖ్యలో చేరుకోవాలన్నది దాని భావన. ఆర్ఎస్ఎస్ ప్రచారకుల లాగానే ఈ ప్రేరకులు కూడా పార్టీ పని చేస్తూ, పార్టీ అజెండాను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తారు. ఇటువంటి నియామకం కాంగ్రెన్‌లో జరగడం ఇదే తొలిసారి. ఇదిలా ఉండగా, సోనియా గాంధీ దేశంలో ఆర్థిక పరిస్థితులపై కేంద్రంపై దాడి చేశారు." ప్రస్తుత ఆర్థిక పరిస్థితి చాలా గంభీరంగా ఉంది. నష్టాలు పెరుగుతున్నాయి. విశ్వాసం నడలుతోంది. పెరుగుతున్న నష్టాల నుంచి దృష్టి మళ్ళించడానికే ప్రభుత్వం ముందెన్నడూ లేనట్టి కక్షసాధింపు రాజకీయాలకు దిగుతోంది," అంటూ ఆమె తీవ్రంగా విమర్శించారు.

# అమెరికాలో 108 అడుగుల ఆది శంకరుని విగ్రహం

సింహాచలం,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): అమెరికాలో జగద్గురు ఆదిశంకరాచార్యుల 108 అడుగుల విగ్రాహాన్ని ప్రతిష్ఠించేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతి స్వామి వెల్లడించారు. తన శిష్య బృందంతో కలిసి సింహాచలం ఆలయానికి వచ్చి వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం మీడియాతో మాట్లాడుతూ, శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠ కోసం అమెరికాలో 500 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని, అదే ప్రాంగణంలో మూడు భవనాల నిర్మాణం కూడా జరుగుతుందని చెప్పారు. సింహాచలం అప్పన్న ఆలయ ఇవొ వెంకటేశ్వరరావు, పి. రామారావు ఆలయానికి వచ్చిన సిద్ధేశ్వరానంద భారతి స్వామికి ఆహ్వానం పలికారు

# హరితహారానికి తలనొప్పిగా మారిన మేకలు

కరీంనగర్,సెప్టెంబర్13(నేటినిజం ప్రతినిధి): హరితహారం కింద నాటిన మొక్కలను తిని తమ ఆకలి తీర్చుకోవడానికి ప్రయత్నించాయని ఆరోపణలతో రెండు మేకలు ఒక రోజంతా పోలీస్ స్టేషన్లో గడపవలసి వచ్చింది. ఈ ఘటన హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జరిగింది. గత కొన్ని రోజులుగా, తాము నాటిన దేశవాళీ బాదం చెట్టు మొక్కలపై కొన్ని మేకలు దాడి చేస్తున్నాయంటూ స్వచ్ఛంద సంస్థ 'సేవ్ ది ట్రీస్' పదే పదే పోలీసులకు ఫిర్యాదు చేస్తోంది. అంతిమంగా సంస్థ ప్రతినిధులే నిందితులను కనిపెట్టి, పట్టుకొని, వాటిని పోలీసులకు అప్పచెప్పారు.

మేకల యజమాని ధర్నకొండ రాజయ్య ఆ రాత్రి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన తర్వాత వాటిని విడుదల చేసినట్టు హుజురాబాద్ సిఐ జి. మాధవి తెలిపారు. అప్పటివరకూ వాటిని స్టేషన్ ప్రాంగణంలో కట్టివేసి ఉంచామన్నారు. ఎటువంటి పర్యవేక్షణా లేకుండా మేకలను బహిరంగంగా వదిలినందుకు మునిసిపల్ అధికారులురూ. 1000 నగదును జరిమానా విధించారు.

"మా సొంత డబ్బుతో సుమారు 980 బాదం చెట్లను పాఠశాల, ఆసుపత్రి, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నాటాం. ఈ దేశవాళీ రకాలను సేకరించేందుకు చాలా కష్టపడ్డాం. కానీ, ఈ మేకలు లోపలికి వచ్చి మొక్కలను తినడం మొదలుపెట్టాయి," అని ఎన్జీవో ప్రతినిధి ఒకరు తెలిపారు.

గత కొంతకాలంగా మేకలు తలనొప్పిగా మారాయని అతడు అన్నాడు. అవి విచ్చలవిడిగా లోపలికి వచ్చి తాము కష్టపడి సేకరించి, నాటిన చెట్లను ధ్వంసం చేస్తున్నాయని అన్నాడు.

# ఇడి విచారణకు హాజరైన శివకుమార్ కుమార్తె

న్యూఢిల్లీ,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ):కర్ణాటక కాంగ్రెస్ నాయకుడు డికె శివకుమార్ కుమార్తె ఐశ్వర్య ఆయనపై పెట్టిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ఎదుట గురువారం హాజరైనట్టు అధికారులు తెలిపారు.

మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద 22 ఏళ్ళ మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్‌ను ప్రశ్నించి, ఆమె ఇచ్చిన సమాచారాన్ని నమోదు చేస్తామని వారన్నారు.

తండ్రి శివకుమార్ కుమార్తెతో కలిసి 2017లో చేసిన సింగపూర్ పర్యటన గురించి, ఆయన ఇచ్చిన

సమాచారం, పత్రాలతో ఆమెను ప్రశ్నించే అవకాశం ఉంది. తండ్రి ప్రారంభించిన ఒక విద్యా ట్రస్టులో ఐశ్వర్య ట్రస్టీగా ఉన్నారు.

కోట్లాది రూపాయలు విలువ చేసే ఆస్తులు, వ్యాపారాలు కలిగిన ఈ ట్రస్టు అనేక ఇంజనీరింగ్, ఇతర కాలేజీలను నడుపుతుందని, వాటి వెనుక ఉన్న ప్రధాన వ్యక్తి ఐశ్వర్య అని అధికారులు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడు, కర్ణాటక మాజీ కేబినెట్ మంత్రిని సెప్టెంబర్ 3వ తేదీన ఇడి అరెస్టు చేసింది. అప్పటి నుంచి ఆయన వారి కస్టడీలోనే ఉన్నారు.

కేంద్ర సంస్థ గత ఏడాది సెప్టెంబర్‌లో శివకుమార్‌పై, న్యూఢిల్లీలోని కర్ణాటక భవన్ ఉద్యోగి అయిన హనుమంతయ్యపై మనీలాండరింగ్ కేసును నమోదు చేసింది.

పన్ను ఎగవేత, హవాలా వ్యవహారాలు చేస్తున్నారని ఆరోపిస్తూ శివకుమార్, ఇతరులకు వ్యతిరేకంగా ఆదాయపు పన్నుశాఖ బెంగళూరులోని ఒక కోర్టులో దాఖలు చేసిన ఛార్జ్‌షీట ఆధారంగా ఇడి క్రిమినల్ కేసును నమోదు చేసింది.

## గోదావరిలో 1200 విగ్రహాల నిమజ్జనం

భద్రాచలం,సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ):గణేశ్ నిమజ్జనం సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో దాదాపు 1200 విగ్రహాలను నిమజ్జనం చేసినట్టు అధికారులు తెలిపారు. నిమజ్జన కార్యక్రమం 10వ రోజు అయిన బుధవారంనాడు ప్రారంభం అయ్యాయని వారు చెప్పారు. జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి భక్తులు నిమజ్జనం కోసం పెద్ద సంఖ్యలో విగ్రహాలను పుణ్యక్షేత్రానికి తీసుకువచ్చారని వారన్నారు. గురువారం తెల్లవారుజామున దాదాపు 200 విగ్రహలను గోదావరిలో నిమజ్జనం చేసినట్టు అధికారులు చెప్పారు.

నిమజ్జనం కోసం గోదావరి ఘాట్ వద్ద పోలీసు, నీటిపారుదల, పంచాయతీ, ఆరోగ్య శాఖ అధికారులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లను చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా రెండు పెద్ద పడవలను నీటిపారుల శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. ఎటువంటి ఆటంకాలు, ఇబ్బందులు కలుగకుండా రామచంద్రుని దర్శనం కోసం భద్రాచల ఆలయ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

# కాశ్మీర్‌పై మన మాటలు నమ్మరు: పాక్ మంత్రి వ్యాఖ్యలు

ఇస్లామాబాద్,సెప్టెంబర్13, (ఆర్ఎన్ఎ):జమ్మూ కశ్మీర్ విషయంలో పాకిస్తాన్ మంత్రుల వ్యాఖ్యలు ఆ దేశ ప్రధానికి, ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నాయి. జమ్ము కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమంటూ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి షా మహ్మద్ ఖురేషీ వ్యాఖ్యానించిన కొద్దిరోజులకే తాజాగా మరో మంత్రి ఇజాజ్ అహ్మద్ షా అక్కడి ప్రభుత్వానికి తలనొప్పి తెప్పించే వ్యాఖ్యలు చేశారు. కాశ్మీర్ విషయంలో అంతర్జాతీయ సమాజం పాకిస్తాన్ ఇతివృత్తాన్ని విశ్వసించదని, భారత్‌నే నమ్ముతుందని ఆయన నొక్కి వక్కాణించారు. హాఫీజ్ సయీద్ నేతృత్వంలోని నిషేధిత ఉగ్రవాద సంస్థ జమాత్ ఉద్ దవా (జేయూడీ) కోసం ప్రభుత్వం వందలాది కోట్ల రూపాయలు ఖర్చుచేసినట్టు పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి ఇజాజ్ అహ్మద్ షా పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చేలా వీటిని ఖర్చుచేసినట్టు ఆయన చెప్పుకొచ్చారు. పాకిస్తాన్ ప్రయివేట్ మీడియా సంస్థ హమ్‌న్యూస్‌తో మంత్రి మాట్లాడుతూ.. 'జేయూడీపై మేము కోట్లాది రూపాయలు ఖర్చుచేశాం. నిషేధిత ఉగ్ర సంస్థలకు ఉగ్రవాదులను దూరం చేసి, జనజీవన స్రవంతిలోకి తీసుకు రావాల్సి ఉంది...' అని పేర్కొన్నారు.కాగా జూలైలో పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తొలిసారి అమెరికా వెళ్లిన సందర్భంగా పాకిస్తాన్‌లో 30 వేల నుంచి 40 వేల మంది ఉగ్రవాదులు ఉన్నారంటూ ఒప్పుకున్న సంగతి తెలిసిందే. తాము అధికారంలోకి రాక ముందు ఉగ్రవాదులను జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చేందుకు ఓ 'రాజకీయ విధానం' అంటూ ఏదీ లేదని ఆయన పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో తమకు 40 రకాల ఉగ్రవాద సంస్థలు పనిచేస్తున్నాయని కూడా పాక్ ప్రధాని మరో కార్యక్రమంలో పేర్కొన్నారు.

ప్యారిస్ కేంద్రంగా పనిచేసే ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) అక్టోబర్‌లో సమావేశం కానున్న నేపథ్యంలో.. అక్కడ ముఖం చాటేసే పరిస్థితి లేకుండా చేసుకునేందుకే మంత్రి షా ఈ మేరకు వ్యాఖ్యానించినట్టు భావిస్తున్నారు. ఉగ్రవాదులను నిలువరించేందుకు పాకిస్తాన్ ఏమేరకు చర్యలు తీసుకుంటున్నదనే దానిపై ఎఫ్ఏటీఎఫ్ వచ్చేనెలలో తుది నివేదిక బయటపెట్టనుంది. మరోవైపు ఇదే ఇంటర్వ్యూలో పాక్ మంత్రి షా సొంత దేశం బండారం బయటపెట్టారు. కశ్మీర్ విషయంలో అంతర్జాతీయ సమాజం మద్దతు కూడగట్టడంతో పాకిస్తాన్ విఫలమైందని ఆయన ఒప్పుకున్నారు.

# రంగంలోకి నాసా..!

**– 'విక్రమ్'తో సిగ్నల్స్ పునరుద్దరణకు ప్రయత్నాలు**
**– రోజులు గడిచినాకొద్దీ తగ్గిపోతున్న అవకాశాలు**
**– 'విక్రమ్' మనుగడకు మిగిలింది తొమ్మిది రోజులే**

బెంగళూరు, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : చంద్రుడి ఉపరితలంపైకి దిగుతూ 2.1కిలోమీటర్ల దూరంలో సంకేతాలు నిలిచిపోయిన విక్రమ్ ల్యాండర్ ఆచూకీని ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించిన విషయం తెలిసిందే. దీంతో సంకేతాలను పునరుద్ధరించేందుకు ఓవైపు ఇస్రో శాస్త్రవేత్తలు తీవ్రంగా శ్రమిస్తున్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై నిర్దేశిత ప్రదేశంలోనే విక్రమ్ హార్డ్ ల్యాండింగ్ కాగా, ల్యాండర్ పక్కకు వంగినట్టు గుర్తించారు. తాజాగా, అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా సైతం విక్రమ్‌తో సంబంధాలు పునరుద్దరణకు ప్రయత్నిస్తోంది. నాసా జెట్ ప్రొపల్షన్ ల్యాబొరేటరీలోని డీప్ స్పేస్ నెట్‌వర్క్ గ్రౌండ్ స్టేషన్ల నుంచి రేడియో ఫ్రీక్వెన్సీ ద్వారా విక్రమ్‌తో సంకేతాలు పునరుద్ధరించే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇస్రో అంగీకారంతోనే డీప్ స్పేస్ నెట్‌వర్క్ (డీఎస్ఎన్) ద్వారా తన వంతు ప్రయత్నం చేస్తోందని తెలిపింది. విక్రమ్‌తో కమ్యూనికేషన్ పునరుద్ధరించాలనే ఇస్రో ఆశలు సజీవంగా ఉన్నా, రోజులు గడిచేకొద్దీ అవకాశాలు తగ్గిపోతున్నాయి. చంద్రుడిపై ఒక్కరోజు (అంటే మనకు 14 రోజులు) మనుగడ సాగించేలా దీనిని రూపొందించారు. ఇప్పటికే ఐదు రోజులు గడిచిపోవడంతో పరిస్థితి కొంత సంక్లిష్టంగా మారింది. చంద్రుడి ఉపరితలంపై సూర్యకిరణాల సాయంతో విద్యుత్‌ను తయారుచేసుకునేలా సోలార్ ప్యానల్స్ ఏర్పాటుచేయగా, ఇవి సెప్టెంబరు 20 నుంచి 21 వరకు మాత్రమే పనిచేస్తాయి. నాసాకు చెందిన స్కాట్ టిల్లే అనే ఖగోళ శాస్త్రవేత్త మాట్లాడుతూ.. కాలిఫోర్నియాలోని డీఎస్ఎన్ స్టేషన్ రేడియో ఫ్రీక్వెన్సీ ద్వారా ల్యాండర్‌తో కమ్యూనికేషన్‌కు ప్రయత్నిస్తున్నట్టు నిర్ధరించారు. 2005లో నాసా ప్రయోగించిన స్పై శాటిలైట్ ఇమేజింగ్ భూకేంద్రంతో సంకేతాలు నిలిచిపోగా దానిని గుర్తించడంలో శాస్త్రవేత్త టిల్లే విజయం సాధించారు. దీంతో ఆయన ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. నాసా చేస్తున్న ప్రయత్నాలపై ట్వీట్ చేశారు. చంద్రయాన్ 2కు చెందిన విక్రమ్ ల్యాండర్‌తో సంబంధాలు పునరుద్దరించడానికి డిఎస్ఎన్ విభాగాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయని, గత రెండు రోజుల నుంచి సిగ్నల్ పంపుతోందని పేర్కొన్నారు.

# మహిళా క్రీడాకారులపై 'పద్మ'ల వర్షం

హైదరాబాద్,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ):క్రీడారంగంలో పతకాల వర్షం కురిపిస్తున్న మహిళా క్రీడాకారులపై ఈసారి పద్మల వర్షం కురిసేలా ఉంది. విశ్వసనీయ వర్గాల ప్రకారం బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు.. పద్మభూషణ్ అవార్డుకు నామినేట్ అయినట్లు తెలుస్తోంది. ఇటీవల వరల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీలో స్వర్ణ పతకం గెలిచి చరిత్ర సృష్టించిన సింధూ టాప్ ఫామ్‌లో దూసుకువెళ్లుతున్నది. కేంద్ర క్రీడామంత్రిత్వశాఖ వర్గాలు ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. 2015లో సింధూకు పద్మశ్రీ దక్కింది. గత ఏడాది పద్మభూషణ్‌కు పేరును ప్రస్తావించినా.. క్రీడాశాఖ దానికి ఓకే చెప్పలేదు. బాక్సర్ ఎంసీ మేరీకామ్ కూడా ఇటీవల పతకాలతో ప్రపంచ రికార్డులు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. పద్మవిభూషణ్ అవార్డు కోసం మేరీకామ్‌ను నామినేట్ చేసినట్లు అధికార వర్గాల ద్వారా వెల్లడవుతోంది. మేరీకామ్ ఆరు సార్లు వరల్డ్ టైటిల్‌ను గెలుచుకున్నది. 2013లో మేరీకి పద్మభూషణ్, 2006లో పద్మశ్రీ ఇచ్చారు. రెజ్లర్ విఘ్నేశ్ పొగట్, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ మానిక్ బత్రా, క్రికెటర్ హర్మన్‌ప్రీత్ కౌర్‌లు పద్మశ్రీ అవార్డులకు నామినేట్ అయ్యారని తెలుస్తోంది. మొత్తం 9 మంది మహిళా క్రీడాకారులకే పద్మ అవార్డులు ఇవ్వాలంటూ క్రీడాశాఖ ప్రతిపాదన చేసింది. పద్మశ్రీకి నామినేట్ అయిన జాబితాలో హాకీ కెప్టెన్ రాణి రాంపాల్, మాజీ షూటర్ సుమా శిరూర్, మౌంటెనీర్ సిస్టర్స్ తాషి, నుంగ్షీ మాలిక్ ఉన్నారు. హోంశాఖలోని పద్మ అవార్డు కమిటీకి ఈ పేర్ల జాబితాను పంపారు. అవార్డులు గెలుచుకున్న వారి పేర్లను వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవ సమయంలో ప్రకటిస్తారు.

# మాటల్లో పడి పాములపై కూర్చుని దుర్మరణం

లక్నో ,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): తాడును చూసి పామని భయపడడం సహజం. కానీ లక్నోలో ఒక మహిళ రివర్సులో భావించినట్టుంది. చూసుకోకుండా పాముపై కూర్చొని దుర్మరణం పాలైంది. ఈ ఘటన సంచలనం రేకెత్తిస్తోంది. మొబైల్ ఫోన్‌లో మాటల్లో మునిగిపోయిన ఓ మహిళ.. చూసుకోకుండా పాములపై కూర్చుంది. దీంతో ఆమెను పాములు కాటేశాయి. కొద్ది నిమిషాలలోనే ఆ మహిళ మరణించింది. ఈ విషాద సంఘటన గోరఖ్‌పూర్‌లోని రియాన్స్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.

గీత భర్త జైసింగ్ యాదవ్ థాయిలాండ్‌లో పని చేస్తున్నాడు. ఆమె తన భర్తతో ఫోన్‌లో మాట్లాడుతూ బెడ్‌పై కూర్చుంది. అప్పటికే బెడ్‌పై రెండు పాములు ఉన్నాయి. దీంతో ఆమె పాములపై కూర్చోవడంతో అవి కాటేశాయి. అనంతరం గీత అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయింది. కొద్ది నిమిషాల్లోనే ఆమె ప్రాణాలు విడిచింది. విషయం తెలుసుకున్న స్థానికులు.. గీత ఇంట్లో ఉన్న పాములను చంపేశారు. గీత మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## భారత్‌తో సమైక్యం కావడమే కాశ్మీరీలకు మేలు: ముస్లిం సంస్థ తీర్మానం

న్యూఢిల్లీ,సెప్టెంబర్13 (ఆంఎన్ఎ) కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగమని, మిగిలిన దేశంతో సమైక్యంగా ఉండటం ద్వారానే ఆ రాష్ట్ర ప్రజలు సంక్షేమంగా ఉండగలరని ముస్లింలు అత్యున్నతంగా గౌరవించే జమాయత్ ఎలేమా-ఇ-హింద్ (జెయుహెచ్) గురువారం నాడు తీర్మానాన్ని ఆమోదించింది.

సంస్థ వార్షిక సమావేశంలో ఆమోదించిన ఈ తీర్మానం పాక్‌పై కూడా విమర్శల వర్షం కురిపించింది. పొరుగున ఉన్న శత్రు శక్తులు కాశ్మీర్‌లో ప్రజలను అడ్డుపెట్టుకుని ఆ రాష్ట్రాన్ని ధ్వంసం చేయాలనే పట్టుదలతో ఉన్నారంటూ తీర్మానం పాక్ పై దాడి చేసింది.

కాశ్మీరీల స్వీయ గౌరవం, తమ సాంస్కృతిక ఉనికిని పరిరక్షించాలన్న డిమాండ్ వంటి ఆకాంక్షలను తాము విస్మరించలేదని ముస్లిం సంస్థ పేర్కొంది. "భారతదేశంతో సమగ్రం అవ్వడమే కాశ్మీరీలకు మంచి చేస్తుందన్నది మా ప్రగాఢ విశ్వాసం," అని జెయుహెచ్ పేర్కొంది.

తాము ఎటువంటి వేర్పాటు ఉద్యమానికీ మద్దతునివ్వమని నొక్కి చెప్తూ, "అటువంటి ఉద్యమాలు భారతదేశానికే కాదు కాశ్మీర్ ప్రజలకు కూడా చేటని మేం పరిగణిస్తున్నాం," అని జెయుహెచ్ తెలిపింది.

# ఐదేళ్లలో రూ.100కోట్లకు ఎలాపెరిగాయి?

**– డికె శివకుమార్ కుమార్తెను ప్రశ్నించిన ఈడీ**

న్యూఢిల్లీ, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : మనీలాండరింగ్ కేసులో కర్ణాటక మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ కుమార్తె ఐశ్వర్యను ఈడీ విచారించింది. బెంగళూరులో నివసిస్తున్న ఐశ్వర్యకు మంగళవారం ఈడీ సమన్లు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం ఆమె ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే, 2013లో రూ.కోటిగా ఉన్న ఐశ్వర్య నిర్వహిస్తున్న ట్రస్టు ఆస్తులు 2018 నాటికి రూ.100 కోట్లకు ఎలా పెరిగాయని అధికారులు ప్రశ్నించినట్టు సమాచారం. అయితే, తండ్రీ కుమార్తె మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలకు మనీలాండరింగ్ సొమ్ముతో ఏమైనా సంబంధం ఉందా?అనే కోణంలోనూ విచారించినట్టు తెలుస్తోంది. అలాగే 2017లో ఐశ్వర్య తన తండ్రితో కలిసి సింగపూర్‌కు వెళ్లడం.. అక్కడ కొన్ని పెట్టుబడులు పెట్టడం.. తదితర అంశాలపైనా ఈడీ అధికారులు ఆమెను ఆరా తీస్తున్నట్టు సమాచారం. మరోవైపు, మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన డీకే శివకుమార్ ప్రస్తుతం ఈడీ కస్టడీలోనే ఉన్నారు. ఆయనకు కోర్టు విధించిన ఈడీ కస్టడీ రేపటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయన్ను కూడా అధికారులు ఈడీ ప్రధాన కార్యాలయానికి తీసుకొచ్చి విచారించారు. ఇటీవల శివకుమార్‌ను అరెస్టు చేసిన ఈడీ అధికారులు అతని ఆర్థికలావాదేవీలను పరిశీలిస్తున్న క్రమంలో ఐశ్వర్య నిర్వహిస్తున్న ట్రస్ట్‌కు సంబంధించిన పత్రాలు ఈడీ దృష్టికి వచ్చాయి. దీంతో ఈడీ అధికారులు విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే.

ఏపీ వార్తలు

# చట్టాలు వైసీపీ వాళ్లకేనా?

## – ఏపీకి సీఎం ఉన్నారా.. లేరా?
## – చంద్రబాబు మార్ఫింగ్ ఫొటోలపై భగ్గుమన్న లోకేష్

అమరావతి, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : ఏపీ రాష్ట్రంలో సీఎం ఉన్నారా.. లేరా.. మాజీ ముఖ్యమంత్రి, ఓ పార్టీ అధినేతను ఉగ్రవాది బిన్ లాడెన్ తో పోల్చుతూ పోస్టులు పెడుతుంటే మీ గుడ్డి సర్కార్ కు కనిపించటం లేదా.. అంటూ టీడీపీ యువనేత నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా భగ్గుమన్నారు. చంద్రబాబుపై మార్ఫింగ్ ఫొటోలు పెట్టటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. పొలిటికల్ టెర్రరిస్ట్ సీబీఎన్ పేరుతో ట్విట్టర్లో ట్రోల్ చేయటాన్ని తీవ్రంగా పరిగణించారు. ఇలాంటి పోస్టులు పెట్టిన వాళ్లపై చర్యలు తీసుకోవటానికి చేతులు రావట్లేదా? చట్టాలు లేవా? మీ చట్టాలన్నీ తెలుగుదేశం పార్టీ అభిమానులమీద కేసులు పెట్టటానికేనా? అని ప్రశ్నించారు లోకేశ్. పల్నాడులోని ఆత్మకూరులో వైసీపీ బాధితులను పరామర్శించటానికి టీడీపీ పిలుపునిచ్చింది. దీనికి కౌంటర్ గా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా టీడీపీ బాధితుల శిబిరాలు నిర్వహించింది. అదే ఇష్యూ సోషల్ మీడియాలో రచ్చఅయ్యింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పొలిటికల్ టెర్రరిస్ట్ సీబీఎన్ పేరుతో నెగెటివ్ హ్యాష్ ట్యాగ్ క్రియేట్ చేసి ట్రోల్ చేశారు. అనూహ్యంగా ఇది ట్రెండింగ్ లోకి రావటం విశేషం. చంద్రబాబు ఫొటోలను బిన్ లాడెన్ లా మార్ఫింగ్ చేసి కొందరు భారీ ఎత్తున పోస్టులు పెట్టారు. ఇది ట్విట్టర్ దాటి.. ఫేస్ బుక్ వరకు వచ్చింది. లోకేశ్ చేసిన ట్విట్టర్‌లో చేసిన పోస్టు వివరాలు ఇలా ఉన్నాయి. అసలీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉన్నట్టా లేనట్టా? మీ గుడ్డి సర్కారుకు ఇలాంటి మార్ఫింగ్ పోస్టులు కనపడట్లేదా అని ప్రశ్నించారు. ఒక మాజీ ముఖ్యమంత్రి పై ఇలాంటి పోస్టు పెట్టిన వాళ్ళపై చర్యలు తీసుకోడానికి చేతులు రావట్లేదా? చట్టాలు లేవా? మీ చట్టాలన్నీ తెదేపా అభిమానులమీద కేసులు పెట్టడానికేనా అని పోస్టుపెట్టారు.

## 'విధి నిర్వహణలో మరణించినవారికి నివాళులు అర్పించడం మన బాధ్యత'

తిరుపతి, సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ) : జాతీయ అటవీ అమర వీరుల దినోత్సవాన్ని తిరుపతి టాస్క్ ఫోర్స్ కార్యాలయం లో బుధవారం ఘనంగా నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ రవిశంకర్ నేతృత్వంలో ఎర్ర చందనం స్మగ్లర్ల దాడిలో మరణించిన అటవీ అధికారులు డేవిడ్, కరుణాకరన్ లకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ రవిశంకర్ మాట్లాడుతూ... విధి నిర్వహణ లో అసువులు బాసిన అమర వీరులకు నివాళులు అర్పించడం మన కర్తవ్యం అని తెలిపారు. ఎర్ర చందనం స్మగ్లర్లు చేసిన దాడిలో కరుణాకర్, డేవిడ్ లు మరణించారని తెలిపారు.

ఎపి అటవీ శాఖ కు చెందిన 15 మంది ఇప్పటి వరకు మరణించారని తెలిపారు. అమర వీరుల దినోత్సవం 1730 నుంచి నిర్వహించుకుంటున్నామన్నారు. అప్పట్లో అటవీ ప్రాంతాన్ని సంరక్షిస్తూ 360 మంది మరణించారని అన్నారు. ఎసిఎఫ్ కృష్ణయ్య మాట్లాడుతూ... ఉద్యోగులు తమ విధి నిర్వహణ సరిగ్గా చేయడమే అమరవీరులకు సరైన నివాళి అని అన్నారు. దీనికి ముందు అమర వీరులకు రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమం లో డీఎస్పీలు అల్లా బక్ష్, వెంకటయ్య, సిఐ సుబ్రహ్మణ్యం, ఆర్ఐ లు మురళీ, చెందు, ఆర్ఎస్ఐ లు విజరు, వాసు, లింగాధర్, సిసి సత్యనారాయణ, అటవీ అధికారులు ప్రసాద్, నరసింహారావు, తదితరులు పాల్గన్నారు.

# విశాఖవాసుల కొంగుబంగారం కనకమహాలక్ష్మి

విశాఖపట్టణం,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): విశాఖవాసుల కొంగుబంగారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు. ఉత్తరాంధ్ర వాసులకేగాక సకల తెలుగు జనావళికి సత్యంగల తల్లిగా, కల్పవల్లిగా కోరిన వరాలిచ్చే అమృతమూర్తిగా భాసిల్లుతోందామె. బంగారం కొన్నా వెండి కొన్నా తమ ఇంట వివాహ వేడుకలు జరుగుతున్నా బిడ్డ పుట్టినా విశాఖప్రాంతవాసులు ఆ విశేషాన్ని కనకమహాలక్ష్మికి నివేదించి, ఆశీస్సులు అందుకోవడం ఇక్కడి ఆచారం. ఇది గోపురం లేని గుడి. మూలవిరాట్టుకు భక్తులు స్వయంగా పూజలు నిర్వహించుకోవడం ఈ క్షేత్ర విశిష్టత.

ఏ వేళలో అయినా దర్శించుకునేందుకు వీలుగా 24 గంటలూ తెరిచి ఉంచే ఆలయం ఇది. ఈ అమ్మవారిని సేవిం చుకున్నా, స్మరించుకున్నా సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని నమ్మకం. కనకమహాలక్ష్మి అమ్మవారు ఈ ప్రాంతాన్ని పాలించిన విశాఖ రాజుల ఇలవేల్పు. ఆమె నెలకొన్న ఈ ప్రాంతంలో ఒకప్పుడు విశాఖ రాజుల కోటబురుజు ఉండేదని, అందుచే తల్లి ఉన్న ఈ ప్రాంతాన్ని బురుజుపేటగా పిలుస్తున్నారు. కనకమహాలక్ష్మి ఆలయం మొదటి నుంచీ ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే ఉంది. 1912 కాలంలో వీధి వెడల్పు చేస్తున్నప్పుడు అమ్మ వారి విగ్రహం కదపకుండా వీధి మధ్యలోనే ఉంచేసినా 1917లో రోడ్డు మధ్యభాగం నుంచి 30 అడుగుల దూరంలో ఒక మూలగా జరిపారు. అప్పుడే విశాఖలో ప్లేగు వ్యాధి ప్రబలింది. దీంతో ప్రజలు భయభ్రాంతులై అమ్మవారి విగ్రహాన్ని కదిలించడం వల్లే ఈ విపత్తు జరిగిందని భావించి అమ్మవారి విగ్రహాన్ని యథాస్థానంలోకి చేర్చారు. దాంతో ప్లేగు వ్యాధి తగ్గి జనం స్వస్థత చెంది ఇదంతా అమ్మవారి మహాత్మ్యం వల్ల జరిగిందన్న ప్రగాఢ విశ్వాసం ప్రబలింది. అప్పటి నుంచి ప్రజలు అమ్మవారికి ఇతోధికంగా పూజలు చేయడం ప్రారంభించారు. కాగా, ఈ గుడికి పైకప్పు కట్టడానికి జరిగిన ప్రయత్నాలు సఫలం కాలేదు. అంటే అమ్మకు అది ఇష్టం లేదని గ్రహించి ఆ తర్వాత ఆ ప్రయత్నాలను విరమించారు. అమ్మ సకల జనులకు అందు బాటులో ఉంటుంది. కనుకనే పూజలు చేసుకోవడానికి వచ్చిన భక్తులు ఎవరికి వారే అమ్మవారికి పసుపు, కుంకుమలతో పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి నివేదించి సేవించుకొనే సంప్రదాయం ఉంది. ముఖ్యంగా స్త్రీలు అమ్మను ఐదవతనాన్ని ఇనుమడింప జేసే దేవతామూర్తిగా భావిస్తారు. అమ్మవారికి గురువారం ప్రీతికరమైన రోజు. ఆ రోజున తెల్లవారినది మొదలు రాత్రి వరకు అమ్మను దర్శించి పసుపు, కుంకుమలతో పూజించి నారికేళం సమర్పించడానికి వచ్చే భక్తులకు అంతుండదు.

## టీడీపీ స్వార్థరాజకీయాలు..
# పల్నాడులో పనిచేయలేదు

## – త్వరలోనే పోలీస్‌శాఖలోని ఖాళీలన్నీ భర్తీచేస్తాం
## – హోంమంత్రి మేకతోటి సుచరిత

అమరావతి, సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ) : టీడీపీ స్వార్థ రాజకీయాలు పల్నాడులో పనిచేయలేదని, వారి చర్యలతో స్థానిక ప్రజలందరూ ఈసడించు కుంటున్నారని ఏపీ హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత అన్నారు. గురువారం పోలీస్‌శాఖలోని సివిల్, ఏఆర్, ఏపీఎస్పీ, జైలు వార్డన్స్ కానిస్టేబుళ్ల ఫలితాలను సీఎం జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో విడుదల చేసినట్లు హోంమంత్రి మేకతోటి సుచరిత వెల్లడించారు. అనంతరం హోంశాఖ మంత్రి, డీజీపీలు జగన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. దీనికితోడు పల్నాడు ఎపిసోడ్ మీదా చర్చించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు తీసుకోవాలని జగన్ వారికి సూచించారు. అనంతరం హోంశాఖ మంత్రి సుచిత విలేకరులతో మాట్లాడుతూ.. టీడీపీ స్వార్థ రాజకీయాలు పల్నాడులో పనిచేయలేదని విమర్శించారు. టీడీపీ చేపట్టదలిచిన 'చలో ఆత్మకూరు'లో పెయిడ్ ఆర్టిస్టులు ఉన్నారు కాబట్టే వాళ్ల శిబిరం నుంచి కార్యకర్తలు వెళ్లిపోయారని మండిపడ్డారు. దళితుల పట్ల అమితమైన ప్రేమ కురిపిస్తోన్న చంద్రబాబు వారి ప్రభుత్వ హయాంలో ఐపీఎస్ అధికారిణి వనజాక్షిపై జరిగిన దాడిపై ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. విధి నిర్వహణలో భాగంగా ఎస్సైగా తన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తోన్న మహిళను నన్నపనేని రాజకుమారి కులం పేరుతో దూషించడం తగదని హెచ్చరించారు. ఎస్సై ఫిర్యాదు ఇస్తే చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హోంమంత్రి స్పష్టం చేశారు. దళితులను అవమానిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సుచరిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుళ్ల ఫలితాలపై

మాట్లాడుతూ.. మొత్తం 2623మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికవగా, అందులో 500మంది మహిళలు ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హత సాధించిన అభ్యర్థులకు త్వరలోనే శిక్షణ ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల కోసం త్వరలోనే భారీ రిక్రూట్‌మెంట్ చేపట్టి పోలీస్ శాఖలో ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పోలీస్‌శాఖలో అమలు చేస్తున్న వీక్లీఆఫ్ వలన కొత్తగా పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించామని సుచరిత తెలిపారు.

# రాజకీయ నిరుద్యోగమే టీడీపీ విమర్శలకు కారణం- బొత్స

అమరావతి, సెప్టెంబర్ 13 (ఆర్ఎన్ఎ): ఆంధ్ర రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య రాజకీయ విమర్శలు తారస్థాయిని చేరుకున్నాయి. త్వం శుంఠ అంటే త్వం శుంఠ అన్న చందంగా నిందలు, విమర్శలు, హెచ్చరికలు తీవ్రస్థాయిలో నడుస్తున్నాయి.

ఈ క్రమంలోనే తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు తలపెట్టిన చలో ఆత్మకూరు విమర్శలకు, ప్రతి విమర్శలకు వేదికగా మారింది. వైసీపీ దాడులు చేసిందని ఆరోపిస్తూ టీడీపీ తలపెట్టిన 'చలో ఆత్మకూరు'పై మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు.

చంద్రబాబు తాటాకు చప్పుళ్లకు వైసీపీ బెదిరిపోదని ఆయన హెచ్చరించారు. టీడీపీ నేతల తీరుపై బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం చేస్తున్నంత భారీ స్థాయిలో సంక్షేమ పథకాలు ఎప్పుడైనా చూశామా? ఆయన ప్రశ్నించారు.

చంద్రబాబు 40 ఏళ్ల అనుభవంలో ఇన్ని సంక్షేమ పథకాలు ఎప్పుడైనా ఇచ్చారా?. చంద్రబాబు స్టాటజ్రీ, ఆలోచనలు అన్నీ పోయాయి. పెయిడ్ ఆర్టిస్టులతో గందరగోళం సృష్టిస్తున్నారు. రాజకీయ నిరుద్యోగంతోనే టీడీపీ ఇలా చేస్తోంది. చిన్న విషయాన్ని కూడా ప్రతిపక్షం పెద్దది చేస్తోంది. టీడీపీ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడానికి చంద్రబాబు యత్నిస్తున్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు చెప్పింది చేయాలని గతంలో చంద్రబాబు పోలీసులకు చెప్పారు.' అని బొత్స వ్యాఖ్యానించారు.

## ఏపీ కానిస్టేబుల్ ఫలితాలు విడుదల

### – విడుదల చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి

అమరావతి, సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ) : ఏపీ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలు విడుదల అయ్యాయి. క్యాంపు కార్యాలయలో గురువారం సీఎం జగన్ ఫలితాలు రిలీజ్ చేశారు. 2వేల 623 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. వాటి ఫలితాలు గురువారం వెల్లడయ్యాయి. ఈ కార్యక్రమంలో హోంమంత్రి సుచరిత. డీజీపీ గౌతమ్ సవాంగ్, ఏపీ పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు ఛైర్మన్ కుమార్ విశ్వజిత్ హాజరయ్యారు. సివిల్, ఆర్మ్ డ్ రిజర్వ్, ఏపీఎస్పీ, ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్, జైలు వార్డర్స్ విభాగాల్లో 2723 పోస్టులకు గాను 2623 పోస్టులను పోలీసుశాఖ భర్తీ చేసింది.

ఎంపికైన అభ్యర్థుల జాబితాను వెబ్‌సైట్లో పోలీస్ శాఖ అందుబాటులో ఉంచింది. ఎంపిక పక్రియకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా సెప్టెంబర్ 16వ తేదీలోపు పంపొచ్చని పోలీసుశాఖ తెలిపింది. రాత పరీక్షకు 64వేల 575 మంది హాజరు కాగా 58వేల 007 మంది అర్హత సాధించారు.

వీరిలో 53వేల 509 మంది పురుషులు, 4వేల 498 మంది మహిళలు ఉన్నారు. కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2018 నవంబర్ లో నోటిఫికేషన్ జారీ చేశారు. 3.94 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రాథమిక రాత పరీక్ష, ఫిజికల్ ఎఫీషియెన్సీ టెస్టుల అనంతరం అర్హత సాధించిన వారు తుది రాత పరీక్షకు ఎంపికయ్యారు.

## మరొక ప్రాణాన్ని బలిగొన్న పబ్‌జీ గేమ్

విశాఖపట్టణం ,సెప్టెంబర్13( ఆర్ఎన్ఎ): పబ్‌జీ ఆన్‌లైన్ గేమ్ ఓ విద్యార్థి ప్రాణాన్ని బలిగొంది. స్థానిక చినకోరాడ ప్రాంతంలో నివాసముంటున్న బోయి వెంకటరమణ, త్రివేణి దంపతులకు ఓ కుమారుడు, ఓ కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు బోయి లోహిత్ (14) స్థానిక స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు.

పబ్‌జీ గేమ్‌కు బానిసైన లోహిత్ చదువును నిర్లక్ష్యం చేస్తుండడంతో తల్లి త్రివేణి గత నెల 20న మందలించి సెల్‌ఫోన్ ను స్వాధీనం చేసుకుంది.

దీంతో మనస్తాపానికి గురైన బాలుడు చీమలమందు నీటిలో కలుపుకుని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన తల్లిదండ్రులు హుటాహుటిన షీలానగర్‌లోని ఆస్పత్రి తరలించారు. మూడు రోజులు చికిత్స అనంతరం మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం నగరంలోని మరో ఆస్పత్రిలో చేర్పించారు. 14 రోజులు చికిత్స అనంతరం బాలుడు పరిస్థితి విషమించడంతో కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి బాలుడు మృతిచెందాడు. దీంతో బాలుడి మేనమామ పులి నూరిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో న్యూపోర్టు సీఐ పైడా అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఏఎస్ఐ అప్పలనాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి పేరుతో దగా చేస్తున్నారు

అనంతపురం,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పేర్కొన్నారు. రాష్ట్రానికి రావాల్సిన హోదాను, నిధులను రాబట్టడంలో గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విఫలం అయ్యారన్నారు. పోలవరానికి వంద శాతం నిధులు కేంద్రమే భరించేవిధంగా హామీ తీసుకున్నా అనుమానాలు ఉన్నాయని తెలిపారు. హోదాతో వచ్చే నిధులకన్నా మరిన్ని ఎక్కువగా తీసుకురావడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు చెప్పుకుని ప్రజలను తప్పుదోవ పట్టించరాదని వివరించారు. క్షేత్రస్థాయిలో పరిశ్రమలు తెస్తామన్న వారు హామీలకే పరిమితమయ్యారని చెప్పారు. పరిశ్రమల పనులు ఎక్కడా జరగడం లేదన్నారు. ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని, రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి పనులు జరగడం లేదని తెలిపారు. యువత ఇతర రాష్ట్రాలకు వలసబాట వెళ్లాల్సి వస్తోందని అన్నారు. రైతులకు ఉపాధిలేక ఇతర నగరాలకు వలస వెళ్తున్నారని అన్నారు. దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నారు. జిల్లాలోనే కాక రాష్ట్రంలోను కూడా ఉపాధి కరువైందన్నారు.

# ఉక్కు ఫ్యాక్టరీయే దిక్కు

## చిత్తశుద్ధి లేని కేంద్రం: సిపిఐ

కడప,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): ఉక్కు కర్మాగారం విషయంలో కేంద్రానికి చిత్తశుద్ధి లేదని సీపీఐ నాయకుడు ఈశ్వరయ్య విమర్శించారు. ఒక్క ఉక్కు పరిశ్రమ వచ్చినా ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి దక్కేదని అన్నారు. రాయలసీమ నుంచి ఎందరో నాయకులు అత్యున్నత పదవులు అనుభవించినా సీమకు ఎంత మాత్రం న్యాయం చేయలేదని అన్నారు. కరువు సీమను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని విమర్శించారు. జిల్లా నుంచి ఎందరో పదవులు పొందారని గుర్తు చేశారు. కమ్యూనిస్టులు మాత్రమే నిరంతరం రైతుల సమస్యలపై పోరాడుతున్నారని అన్నారు. అలాంటి నాయకులు నేడు చట్టసభల్లో లేకపోవడం విచాకరం అన్నారు. జిల్లాలోని మంత్రులు, ప్రజా ప్రతినిధులు రైతుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబునాయుడు ఏమాత్రం శ్రమించిన దాఖలాలు లేవన్నారు. జమ్మలమడుగు వద్దిరాల వద్ద ఏసీసీ వారు సిమెంటు కర్మాగారం నిర్మిస్తామని చెప్పి 14 ఏళ్ల క్రితం రైతుల నుంచి భూములు తీసుకున్నారు. కానీ ఎలాంటి కర్మాగారం నిర్మించలేదు, రైతులకు భూములు తిరిగి ఇవ్వలేదన్నారు. ఒక్కో రైతుకు ఎకరానికి రూ.10 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండు చేశారు. పంటల రక్షణకు జల ఫిరంగుల ద్వారా రక్షిస్తామని చంద్రబాబు ఆర్భాటం చేశారన్నారు. ఆచరణలో ఒక్క ఎకరా కూడా రక్షించలేదన్నారు. వందల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారన్నారు. జిల్లాలో కరువును పారదోలే వరకు రైతుసంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. రైతులకు ఎకరాకు రూ.20 వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# అర్హులైన పేదలందరికీ ఇళ్లస్థలాలు

## – రాజధానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు
## – సింహాద్రి అప్పన్నను దర్శించుకొన్న స్పీకర్ తమ్మినేని

విశాఖపట్నం, సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ) : రాబోయే ఉగాది పండుగ నాటికి అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు అందజేస్తామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారిని గురువారం స్పీకర్ తమ్మినేని సీతారాం సతీసమేతంగా దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన స్పీకర్ దంపతులు అనంతరం స్వామి వారి నిత్య అన్నదాన పథకం కోసం లక్ష రూపాయలు విరాళంగా అందించారు. తమ్మినేని మాట్లాడుతూ... సింహాద్రి అప్పన్న ఆశీస్సులతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. సీఎం జగన్ నేతృత్వంలో స్పీకర్‌గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. అన్యాక్రాంతమైన దేవుడు భూములను పరిరక్షిస్తామని స్పీకర్ పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఉగాదిలోగా ఇళ్ల స్థలాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర రాజధాని అమరావతి తరలింపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తమ్మినేని ఆరోపించారు. రాష్ట్రంలో అన్నివర్గాల అభివృద్ధి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టిసారించారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అద్భుత పథకాలను అమలు చేశారని, వాటిని పేదలదరికి చేర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అద్భుత పాలన సాగుతుందని, దీనిని ఓర్వలేని ప్రతిక్ష పార్టీలు ఘర్షణలు సృష్టించి రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చేలా చూస్తున్నాయని అన్నారు. ప్రజలందరూ ఐక్యంగా వారి కుట్రలను తిప్పికొట్టాలని తమ్మినేని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా అన్నదాతల ఆర్థికాభివృద్ధికి సీఎం కృషి చేస్తున్నారని, రాబోయే కాలంలో వ్యవసాయంను పండుగగా మర్చుతారని అన్నారు.

# డిసెంబర్‌లో మున్సిపల్ ఎన్నికలు!

## – ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

విజయవాడ, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : డిసెంబర్ నెలలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపడుతున్నామని ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం విజయవాడలో మున్సిపల్ కమిషనర్‌ల వర్క్‌షాప్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన బొత్స మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒకేసారి నాలుగు లక్షలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేయలేదని, జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షల ఉద్యోగాలను ప్రతిభ ఆధారంగా భర్తీ చేస్తున్నారని గుర్తు చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. చాలా మంది అధికారులు ప్రజలు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తట్లేదని, స్పందన కార్యక్రమంపై అధికారులు రాజీ పడడానికి వీల్లేదన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి డ్రైనేజీ వ్యవస్థ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పట్టణాల్లో నీటి కొరత రాకుండా చూడాల్సిన అవసరముం దన్నారు. వచ్చే ఉగాదికి ఇళ్ల పట్టాలివ్వాలని సీఎం నిర్ణయించినందున ఈ కార్యక్రమం కోసం వార్డు వలంటీర్లు, గ్రామ సచివాలయం అధికారుల సేవలను మున్సిపల్ అధికారులు వినియోగిం చుకోవాలన్నారు. చాలామంది కొత్త మున్సిపాలి టీలు ఏర్పాటు చేయమని అడుగుతున్నారనీ, ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మరోవైపు డిసెంబర్‌లో మున్సిపల్ ఎన్నికలు వచ్చే అవకాశముందని బొత్స పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

### సైబర్ మిత్ర ద్వారా నేరాలకు అడ్డుకట్ట

కాకినాడ, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): సైబర్ మిత్ర ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయొచ్చని హోం మంత్రి సుచరిత అన్నారు. ఈరోజిక్కడ జరిగిన ఉమెన్ సేఫ్టీ ఇన్ సైబర్ స్పేస్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందుతున్నామన్నారు. మన చేతిలో ఉన్న మన శత్రువు సెల్‌ఫోన్ అని అభిప్రాయపడ్డారు. మనకు తెలియకుండానే మన వ్యక్తిగత సమాచారం దొంగిలించబడుతోందని, సమాచారాన్ని బ్లాక్ మెయిల్ చేసేందుకు వాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## భూకబ్జాలు, దందాలను సహించేది లేదు: స్పీకర్ తమ్మినేని

విశాఖపట్టణం,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో అక్రమ కట్టడాలు, భూకబ్జాలు, దందాలను సహించబోమని స్పీకర్ తమ్మినేని సీతారాం హెచ్చరించారు.

ప్రజా వేదిక లాంటి అక్రమ కట్టడాలు ఎక్కడ నిర్మిం చినా ఉపేక్షించేది లేదని, అందుకు ఇది ప్రారంభం మాత్రమేనని అన్నారు. భూ కబ్జాలు, దందాలు చేస్తే ఏ పార్టీ వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం స్పీకర్ తమ్మినేని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా నీతి నిజాయితీగా నిబద్ధతతో పరిపాలన సాగిస్తున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఉగాదిలోగా ఇళ్ల స్థలాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర రాజధాని అమరావతి తరలింపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తమ్మినేని విమర్శించారు.

# సీపీఎస్ రద్దు చేయాల్సిందే

విజయవాడ,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): కాంట్రిబ్యూటరీ'పింఛను విధానం రద్దు చేయాల్సిందేనని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేసేలా తాము శాయశక్తులా పోరాడుతున్నామని చెప్పారు. 2004 నుంచి రాష్ట్రంలో ఉద్యోగాల్లో చేరిన వారికి కాంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రత్యేక ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్ మంజూరులో జాప్యం తగదన్నారు. పీఆర్సీ బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం పంపిణీలో ప్రధానోపాధ్యాయుల పాత్ర లేకుండా చేసి నూతన విధానం అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది నియామకం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కేటాయించేందుకు నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# వెనకబడిన ప్రాంతాలపై నిర్లక్ష్యం

విజయవాడ,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): కొత్త రాష్ట్రం ఏర్పడ్డాకైనా రాయలసీమ, ఉత్తరాంధ్ర వంటి వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం జరగాల్సివుందని సిపిఎం కార్యదర్శి పి.మధు తెలిపారు. రైల్వేజోన్‌పై ప్రజల్లో గందరగోళం నెలకొనడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసే చిత్తశుద్ధి చాటుకోవాలని అన్నారు. రాష్ట్రంలో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు ప్రబలి, ప్రజల ప్రాణాలు బలైపోడానికి ప్రభుత్వం పబ్లిక్ హెల్త్‌ను నిర్వీర్యం, నాశనం చేసే విధానాలే కారణమని పేర్కొన్నారు. రాష్ట్రంలో దివీస్ యాజమాన్యానికి చంద్రబాబు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ఆ కంపెనీల్లో పనిచేసే కార్మికులకు కనీస హక్కులు లేకపోయినా, బాయిలర్లు పేలి శ్రామికులు చనిపోయినా యాజమాన్యంపై కనీస చర్యల్లేవన్నారు.

## ఏపీ వార్తలు

### బుగ్గన వ్యాఖ్యలతో..

# రాజధానిపై ప్రభుత్వ వైఖరి స్పష్టమైంది

**- కులరాజధాని నిధులులేవని విదేశాల్లో చెప్పడం హాస్యాస్పదం**

**- ప్రపంచ బ్యాంకు రుణాలు పోగొట్టి ఇప్పుడు అమరావతికి నిధులు లేవని చేతులెత్తేస్తారా?**

**- ఇంతకన్నా దివాలాకోరుతనం ఏముంటుంది**

**- వైకాపా ప్రభుత్వం మండిపడ్డ మాజీ మంత్రి యనమల**

అమరావతి, సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ) : ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేందర్రెడ్డి వ్యాఖ్యలతో ఏపీ ప్రభుత్వం వైఖరి స్పష్టమైందని, రాజధానిని పడాకా పడేయాలని చూస్తున్నారని ప్రజలు తెలుసుకుంటున్నారని మాజీ మంత్రి యనమల రామకృష్ణ మండిపడ్డారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిని తాము అభివృద్ధి చేయలేమని దుయ్యబట్టారు. రాజధాని అభివృద్ధికి నిధులు లేవని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమన్నారు. విదేశీ పర్యటనల్లో కూడా ఏపీ ప్రతిష్ఠ పెంచే చర్యలు చేపట్టకుండా పెట్టుబడులు అడ్డుకునేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని మండిపడ్డారు. అమరావతికి నిధులు లేవని చెప్పడం వైకాపా ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేసిందని యనమల విమర్శించారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని చెప్పడం కొత్తదేమీ కాదని, తెదేపా పాలనలో జరిగింది అభివృద్ధి వికేంద్రీకరణేనని చెప్పారు. ప్రపంచ బ్యాంకు, ఆసియన్ బ్యాంకు రుణాలు పోగొట్టి ఇప్పుడు అమరావతికి నిధులు లేవని చేతులెత్తేస్తారా అని నిలదీశారు. ఇంతకన్నా దివాలా కోరుతనం ఏముంటుందని మండిపడ్డారు. గతంలో తెదేపా ప్రభుత్వం అటు అమరావతిని, ఇటు 13జిల్లాల అభివృద్ధిని సమప్రాధాన్యతతో అభివృద్ధి చేసినపుడు ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం ఎందుకలా చేయలేకపోతోందని ప్రశ్నించారు. చంద్రబాబు నిర్బంధంపై డీజీపీ సవాంగ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్న యనమల..ఉద్రిక్తతలు పెరుగుతాయని మాజీ సీఎం ఇంటి గేట్లకు తాళ్లు కట్టామని సమర్థిస్తున్నారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా, శాంతియుతంగా చేస్తున్న ఆందోళనలను పోలీసు బలగాలతో అణచి వేయాలని చూశారని మండిపడ్డారు. సెక్షన్ 140, సెక్షన్ 30 లేనిచోట్ల తెదేపా నేతలను ఎలా నిర్బంధిస్తారని యనమల ప్రశ్నించారు. ప్రశ్నించారు.

# ఓడినా.. బుద్ధి రాలేదు..

**- దళిత మహిళా ఎస్ఐను దూషించడం సిగ్గుచేటు**

**- టీడీపీ అగ్రకుల దురహంకారానికి నిదర్శనం**

**- ఏపీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి**

అమరావతి, సెప్టెంబర్12(ఆర్ఎన్ఎ) : దళిత మహిళా ఎస్ఐను దూషించడం.. టీడీపీ అగ్రకుల దురహంకారానికి నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి మండిపడ్డారు. మంత్రి తానేటి అనితతో కలిసి గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు.. టీడీపీ సీనియర్ మహిళా నేత నన్నపనేని రాజకుమారి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆమె తీవ్రంగా ఖండించారు. గతంలో చంద్రబాబు నాయుడు, ఆదినారాయణరెడ్డిలు కూడా దళితులను ఇలానే అవమానించారని ధ్వజమెత్తారు. టీడీపీ నేతలు.. ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిని కులం పేరుతో అవమానించి కన్నీళ్లు పెట్టించారని..ఇప్పుడు దళిత ఎస్ఐను కులం పేరుతో దూషించడం దారుణమన్నారు. గతంలో మహిళా కమిషన్ చైర్పర్సన్గా పనిచేసిన నన్నపనేని రాజకుమారి.. దళిత మహిళా ఎస్ఐని అవమానించడం సిగ్గుచేటని అన్నారు. దళితులను టీడీపీ నేతలు దూషించడం దారుణమన్నారు. దళితులుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారని గతంలో చంద్రబాబు అవమానిస్తే.. ఇప్పుడు దళితులు దరిద్రమంటూ నన్నపనేని చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా దుయ్యబట్టారు. టీడీపీ నేతలకు దళితల పట్ల వివక్షత తగదని హితవు పలికారు. ఎన్నికల్లో టీడీపీ ఓడినా.. ఆ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నన్నపనేని రాజకుమారిపై కేసు నమోదు..

దళిత మహిళా ఎస్ఐని దూషించిన కేసులో టీడీపీ సీనియర్ నేత నన్నపనేని రాజకుమారిపై కేసు నమోదు అయింది. ఎస్ఐ అనురాధ ఫిర్యాదుతో 303, 506,509 స/లి 34 ఐపీసీ సెక్షన్లతో పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా నిన్నచలో ఆత్మకూరు సందర్భంగా 'ఈ దళితుల వల్లే మాకీ దరిద్రం' అంటూ నన్నపనేని దూషించినట్లు ఆరోపణలు వచ్చిన విషయం విధితమే. మరోవైపు ఐపీఎస్ అధికారి విక్రాంత్ పాటిల్పై ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు అనుచిత ప్రవర్తనపై ఎస్ఐ కోటయ్య ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే వైసీపీ నాయకుల ఫిర్యాదుతో శ్రీకాకుళం జిల్లా టెక్కలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.

# దేన్నీ వదలరా?

**- శ్మశాన వాటికకు వైసీపీ కలర్**

**- ట్వీటర్లో సెటైర్లు వేసిన తెదేపా ఎంపీ నాని**

అమరావతి, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన ప్రచార వస్తువులపై ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ జెండా రంగులు ఉండడం సాధారణం. ఏపీలో వైసీపీ అధికారంలోకి రావడంతో ఇప్పుడిప్పుడే అన్నీ రంగు మార్చుకుంటున్నాయి. గ్రామ సచివాలయాలు, అన్నక్యాంటీన్ల రంగు ఇప్పటికే మార్చేశారు. పసుపు రంగు కాస్తా మూడు రంగులకు మారిపోయింది. ఆ జెండా రంగులే ఇప్పుడు హాట్ టాపిక్గా మారాయి. ఒక శ్మశాన వాటికకు వైసీపీ రంగులు వేయడం వైరల్ అయింది. కార్యాలయాలు, రేషన్ సంచులకు సరే మరీ శ్మశానాలకు కూడానా అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కొత్త ప్రభుత్వ విధానాలపై నిశిత విమర్శలు చేసే విజయవాడ ఎంపీ కేశినేని నాని కూడా శ్మశానానికి రంగులపై స్పందించారు. చివరికి శ్మశానాలను కూడా వదలరా అంటూ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. శ్మశానం ఫొటోను ట్వీట్ చేశారు. పల్నాడు ప్రాంతంలోని దుర్గి మండల కేంద్రం సమీపంలో ఈ శ్మశానం ఉంది. శ్మశానం ప్రహరీ, అందులో ఉన్న చిన్న గదికి కూడా పార్టీ జెండా రంగులు బ్లూ, వైట్, గ్రీన్ కలర్స్ వేశారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలు దగ్గరుండి మరీ రంగులు వేయించారట. నరసరావుపేట నుంచి మాచర్ల వెళ్లే రహదారి పక్కనే ఉన్న ఈ శ్మశానం ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

## టూ వీలర్ డ్రైవర్లకు రూ.10వేల సాయం వర్తించదు

**- రవాణాశాఖ మంత్రి పేర్ని నాని**

అమరావతి, సెప్టెంబర్12(ఆర్ఎన్ఎ) : వచ్చే నెల 4నుంచి ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు రూ.10వేలు ఆర్థిక సాయం చేస్తామని ఏపీ రవాణాశాఖ మంత్రి పేర్ని నాని అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. ఆటోవాలాలు, ట్యాక్సీవాలాలకు పది వేల రూపాయల ఆర్థిక సాయం వచ్చే నెల 4 నుంచి ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. ఇందుకోసం ఈనెల 14నుంచి లబ్దిదారుల ఎంపిక కోసం దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఆన్లైన్లోనూ, ఆఫ్లైన్లోనూ దరఖాస్తులు స్వీకరించే ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ నెల 25వ తేదీలోపు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫైనాన్సుతో వాహనాలు తీసుకున్న వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని, అయితే టూవీలర్ ట్యాక్సీ డ్రైవర్లకు ప్రస్తుతానికి ఈ పథకం వర్తించదని మంత్రి స్పష్టం చేశారు.






# ఇకపై రోడ్లపై కాలుష్యం వెదజల్లని వాహనాలు

హైదరాబాద్, సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ): వాహనాలు పెరిగి పర్యావరణ కాలుష్యం ఎక్కువవుతోందని ఇకపై బాధపడనవసరం లేదు. ఎటువంటి కాలుష్యం ఏర్పడకుండా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ బస్సు రూపొందింది. ఈ వాహనాలు భారతదేశ రోడ్లపై పరుగులు తీయడానికి మరికొంత సమయం పడుతుంది. దేశపు తొట్టతొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ బస్సును ఇస్రో భాగస్వామ్యంతో టాటా మోటార్స్ను అభివృద్ధి చేసింది. హైడ్రోజన్ పవర్డ్ స్టార్బస్ ఫ్యూయల్ సెల్ బస్గా వ్యవహరించనున్న ఈ బస్సు... పూర్తిగా 'జీరో ఎమిషన్' బస్సుగా ఉంటుందని టాటా వర్గాలు వెల్లడించాయి. వాతావరణం ఏమాత్రం కాలుష్యం కాకుండా ఉండనున్న ఈ బస్సులు... ప్రయాణికులను అత్యంత సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేలా రూపొందించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హైడ్రోజన్ గ్యాస్, ఆక్సిజన్ మిశ్రమంతో ఉత్పత్తయ్యే విద్యుచ్ఛక్తితో ఈ వాహనాలు పరుగులు తీస్తాయి. నెదర్లాండ్స్, స్విడ్జర్లాండ్లతోపాటు మరికొన్ని దేశాల్లో ఇప్పటికే హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ వాహనాలు నడుస్తుండగా... భారతదేశంలో ఇస్రో ఇప్పుడిప్పుడే ఈ దిశగా దృష్టి సారించింది. రానున్న రోజుల్లో ప్రజారవాణా వ్యవస్థ మొత్తాన్నీ హైడ్రోజన్ సెల్ ఫ్యూయల్ వాహనాలతోనే సాధ్యమైనంతమేరకు నడపాలని కేంద్రం భావిస్తోందని తెలుస్తోంది. అయితే ఇందుకయ్యే వ్యయం అంచనాపై అధ్యయనం చేస్తోంది. ముందస్తుగా రెండు, మూడు రాష్ట్రాల రోడ్డు రవాణా సంస్థల్లో వీటిని ప్రవేశపెట్టే దిశగా యోచిస్తున్నట్లు సమాచారం.

## సిఎం జగన్తో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ భేటీ

అమరావతి,సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డితో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ కుమార్ శుక్రవారం విక్కడ సమావేశమయ్యారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన హామీలు అమలుపై చర్చిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఇతర ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. సమావేశం తర్వాత అమరావతిలోని పెట్టుబడి అవసరం లేని ప్రకృతి సాగు క్షేత్రాలను రాజీవ్ కుమార్ పరిశీలించనున్నారు.

## సీఎం జగన్, గవర్నర్లను కలిసిన పీవీ సింధూ

**- బ్యాడ్మింటన్ అకాడమికి ఐదెకరాలిస్తామని సీఎం హామీఇచ్చారు**

**- పద్మభూషణ్కు తనపేరు సిఫారసు చేయడం ఆనందంగా ఉందన్న సింధూ**

అమరావతి, సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ) : బ్యాడ్మింటన్ ప్రపంచ చాంపియన్ తెలుగు తేజం పూసర్ల వెంకట (పీవీ) సింధు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిచ గవర్నర్ బిశ్వభూషన్ను కలిశారు. తొలుత సీఎం జగన్ను కలిశారు. బ్యాడ్మింటన్ ప్రపంచ చాంపియన్లో తాను సాధించిన బంగారు పతకాన్ని సీఎం జగన్కు ఆమె చూపించింది. ఈ సందర్భంగా పీవీ సింధును ముఖ్యమంత్రి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సింధు వెంట ఆమె తల్లిదండ్రులతో పాటు మంత్రి అవంతి శ్రీనివాస్, శాప్ అధికారులు ఉన్నారు. ఇటీవల జరిగిన ప్రపంచ సీనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్లో పీవీ సింధు స్వర్ణం నెగ్గి సరికొత్త చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. అనంతరం సింధూ మాట్లాడుతూ.. సీఎం జగన్ను మర్యాదపూర్వకంగా కలిశానని, బ్యాడ్మింటన్ ప్రపంచ చాంపియన్గా నిలిచినందుకు తనకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారని అన్నారు. అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, వైజాగ్లో బ్యాడ్మింటన్ అకాడమికి ఐదు ఎకరాలు కేటాయిస్తామని సీఎం హామీయిచ్చినట్టు వెల్లడించారు. పద్మభూషణ్ అవార్డుకు తన పేరు సిపార్సు చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సింధూ పేర్కొన్నారు.

### గవర్నర్ బిశ్వభూషణ్ను కలిసిన పీవీ సింధు..

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ను ప్రపంచ బ్యాట్మింటన్ ఛాంపియన్ పీవీ సింధు రాజ్భవన్లో శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా పీవి సింధు మాట్లాడుతూ.. దేశానికి మరింత పేరు ప్రఖ్యాతలు తెచ్చేందుకు కృషి చేస్తానని, ప్రస్తుతం తనపై బాధ్యత మరిత పెరిగిందని స్పష్టం చేశారు. గవర్నర్ బిశ్వభూషణ్ మాట్లాడుతూ..బ్యాడ్మింటన్లో సింధు ప్రపంచకప్ సాధించడం సంతోషంగా ఉందని, సింధును ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. కోచ్ గోపిచంద్ మంచి ఆటగాడని, తన శిష్యరికంలో ఇంకా అనేక మంది క్రీడాకారులను దేశానికి అందించాలని గవర్నర్ సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రాధికార క్రీడా సంస్థ ఆధ్వరంలో విజయవాడలోని తుమ్మల కళాక్షేత్రంలో పీవీ సింధు అభినందన కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# టీడీపి నుంచి మరో ఎమ్మెల్యే జంప్?

రామచంద్రాపురం,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): తెలుగుదేశం పార్టీని వీడిపోతున్న నాయకుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. కీలక ఎంపీలు బిజెపిలో చేరగా, తమ రాజకీయ భవిష్యత్తు కోసం ఎమ్మెల్యేలు కూడా అదే బాటపడుతున్నట్టు కనిపిస్తున్నది. ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లాలో కీలక నేత టీడీపీకి రాజీనామా చేయనున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. జిల్లాలోని రామచంద్రాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు వైసీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయమై తోట త్రిమూర్తులు శుక్రవారం కార్యకర్తలతో సమావేశం అవ్వనున్నట్లు భోగట్టా. ఈ నెల 18న విజయవాడలో జగన్ సమక్షంలో త్రిమూర్తులుతో పాటు ఒకరిద్దరు మాజీ ఎమ్మెల్యేలు వైసీపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఏపీలో జరిగిన 2019 అసెంబ్లీ ఎన్నికల్లో రామచంద్రాపురం నుంచి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన త్రిమూర్తులు ఓటమి పాలయ్యారు.

కాపు సామాజిక వర్గానికి చెందిన తోట త్రిమూర్తులు కొన్నాళ్లుగా టీడీపీతో అంటీముట్టనట్టుగా వ్యవహరించడం స్థానికులకు తెలిసిందే. ఎన్నికల ఫలితాలు వెల్లడైన కొన్నాళ్లకు టీడీపీలో కాపు నేతలు కొందరు సమావేశమైన సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి తోట త్రిమూర్తులే అధ్యక్షత వహించారు. పార్టీ మారేందుకే ఈ సమావేశం నిర్వహించారని అప్పట్లో వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. అయితే టీడీపీని వీడనని అప్పుడు ప్రకటించినప్పటికీ చివరికి వైసీపీలో చేరాలనే నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.

# మన బలాన్ని సమాజ హితవుకు ఉపయోగించాలి-మోహన్ భగవత్

హైదరాబాద్, సెప్టెంబర్ 13(ఆర్ఎన్ఎ): మన బలాన్ని పేదలను బాగు చేయడానికి వాడాలని ఆర్ఎస్ఎస్ అధిపతి మోహన్ భగవత్ పిలుపిచ్చారు. హైదరాబాద్ గణేశ్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో మొజాంజాహి మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ గణేశునికి తొలిపూజ చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందరి దోషాలు, తప్పులను గణేశుడు తన బొజ్జలో దాచుకుంటాడని అన్నారు. వినాయకుడికి చాలా పెద్ద చెవులుంటాయని, ఆయన ప్రతి ఒక్కరి మాట, ఆలోచన వింటారని గణేశుని స్వరూపంలోని అంతరార్థాలను వివరించారు. మంచి ఆలోచన చేసే వ్యక్తికి గణనాథుడు మంచి చేస్తాడని అన్నారు. గణనాథుడు అందరితో కలిసి నడుస్తాడు, నడిపిస్తాడని. ఎందరో మన దేశాన్ని ఆయుధాలతో గెలువాలనుకున్నారని, కొందరు మన దేశాన్ని బుద్ధి బలంతో గెలవాలనుకున్నారని మనమందరం ఒకే సమాజానికి చెందిన వారని మర్చిపోవద్దని హితవు చెప్పారు. మన బలాన్ని బుద్ధితో

వాడాలి. మన బలం పేదవాడిని బాగు చేయడానికి వాడాలి. మన బలాన్ని సమాజాన్ని బాగు చేయడానికి వాడాలని హితవు పలికారు.

# జార్ఖండ్లో ఎన్నికల నగారా మోగించిన ప్రధాని

హైదరాబాద్,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): త్వరలో ఎన్నికలు జరుగనున్న జార్ఖండ్ రాష్ట్రంలో ప్రధాని మోడీ గురువారం పర్యటించారు. రాంచీలో ఆయన కొన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభిస్తూ ఎన్నికల నగారాను మోగించారు. దేశ పేద ప్రజల సంక్షేమ పథకాలకు జార్ఖండ్ లాంచింగ్ ప్యాడ్గా మారిందన్నారు. గత 100 రోజుల ప్రభుత్వంలో కేవలం ట్రైలర్ను మాత్రమే చూశారని, ఇంకా సినిమా మొత్తం ముందు ఉందని మోడీ అన్నారు.

పేద ప్రజల సొమ్మును దోచుకున్నవారిని సరైన చోటుకు పంపేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే కొందరు అక్కడికి వెళ్లారన్నారు. దేశం కన్నా గొప్పవాళ్లమని అనుకున్నవారు ఇప్పుడు కోర్టు చుట్టూ తిరుగుతున్నారని, గతంలో ఎన్నడూ చూడనటువంటి వేగంతో దేశం ముందుకు వెళ్తోందన్నారు. అంతకుముందు ఆయన షాహిబ్గంజ్లో నిర్మించిన మల్టీమోడల్ వాటర్వేస్ను దేశానికి అంకితం చేశారు. కొత్త నిర్మించిన రాష్ట్ర అసెంబ్లీని ప్రారంభించారు. కొత్త సెక్రటేరియేట్ బిల్డింగ్ కోసం ఆయన శంకుస్థాపన చేశారు. స్వయం ఉపాధి వారి కోసం జాతీయ పెన్షన్ స్కీమ్ను ప్రారంభించా రు. వార్షిక ఆదాయం 1.5 కోట్లు తక్కువగా ఉన్నవారికి ఇది వర్తిస్తుంది. 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయసున్నవారు పెన్షన్ స్కీమ్కు అర్హులు. అయితే 60 ఏళ్లు వచ్చిన తర్వాత వారికి నెలకు 3వేలు ఇస్తారు. జాతీయ పెన్షన్ స్కీమ్ వల్ల సుమారు 3.50 లక్షల సర్వీస్ సెంటర్లకు లబ్ది చేకూరుతుందని మోదీ అన్నారు.

# వ్యాక్సినేషన్ను నిర్లక్ష్యం చేయవద్దు- మంత్రి శ్రీనివాస్ గౌడ్ సూచన

మహబూబ్నగర్, సెప్టెంబర్ 13 (ఆర్ఎన్ఎ): వర్షాకాలం సందర్భంగా వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై దృష్టి పెట్టింది. అందులో భాగంగానే అవగాహనా శిబిరాలు, వాక్సినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు చేరువ అవుతోంది. ఈ నేపథ్యంలో గురువారంనాడు పర్యాటక శాఖా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మహబూబ్నగర్లో రోటా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటైంది. జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రాస్, జిల్లా పరిషత్తు చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా కొంతమంది చిన్నారులకు మంత్రి శ్రనివాస్ గౌడ్ రోటా వైరస్ వ్యాక్సిన్ను వేశారు. ఇక చిన్నారులకు వ్యాక్సినేషన్ చేయించాల్సిన విషయంలో తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. అనారోగ్యానికి గురైన తర్వాత మందులు వాడడంకన్నా ముందస్తు చర్యలు తీసుకోవడమే సముచితమని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వ్యాక్సినేషన్ను. రోజుల వయస్సులోనే వేయించాలని సూచించారు. సరైన సమయంలో వ్యాక్సినేషన్ జరిగినప్పుడే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా రానున్న తరం ఆరోగ్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. చిన్నారులకు వ్యాక్సినేషన్ విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు పూర్తి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఇదే క్రమంలో అధికారులు సైతం తగిన నిబద్ధతతో వ్యవహరించాలని కోరారు.

# జాతీయతను నిరూపించుకోవలసి రావడం దౌర్భాగ్యం- మమతా బెనర్జీ

కలకత్తా, సెప్టెంబర్ 13 (ఆర్ఎన్ఎ): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎన్ఆర్సీ (జాతీయ పౌర జాబితా)కి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత మమతా బెనర్జీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "అస్సాంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఎన్ఆర్సీలో 19 లక్షల మందికి జాబితాలో చోటు దక్కలేదు. వారిలో అన్ని మతాల ప్రజలు ఉన్నారు. ఇప్పటికిప్పుడు వారిని దేశం వదిలి వెళ్లాలంటే వారి పరిస్థితి ఏంటి.." అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు. 76 సంవత్సరాల స్వతంత్ర భారత్లో జాతీయతను నిరూపించుకోవాల్సి రావడం మన దౌర్భాగ్యం అని ఆమె అన్నారు. అస్సాంలో పోలీసు బలగాలతో ప్రజల్ని బెదిరించి మీరు చేసిన దౌర్జన్యం మా రాష్ట్రంలో చేయలేరు. ఇప్పటికిప్పుడు మాకు మీరు(బీజేపీ) మతాల గురించి, పండుగల గురించి తెలుపడం శోచనీయం. ఇంతకు ముందు దుర్గా పూజ, ఈద్, మొహర్రం, గణేశ్ చతుర్థి లాంటి పండుగలు జరుపుకోలేమా.. అంటూ ఆమె కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

# అందరూ తినేదే చిదంబరానికీ పెట్టండి- ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (ఆర్ఎన్ఎ): ఐఎన్ఎక్స్ మీడియా కేసులో ప్రస్తుతం తిహార్ జైలులో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరానికి అందరికి ఇచ్చే ఆహారాన్నే ఇవ్వాల్సిందిగా ఢిల్లీ హైకోర్టు పేర్కొంది.

చిదంబరం సాధారణ బెయిల్ విజ్ఞప్తిపై విచారణలో భాగంగా న్యాయస్థానం ఈ విధంగా పేర్కొంది. తన క్లయింట్కు ఇంటి నుంచి వండి తెచ్చిన ఆహారాన్ని అందించేందుకు అనుమతి తెలపాల్సిందిగా న్యాయవాది కపిల్ సిబల్ కోరగా జస్టిస్ సురేష్ కుమార్ కైత్ తిరస్కరించారు. అందరికి ఒకే రకమైన ఆహారం ఉంటుందన్నారు. చిదంబరం వయస్సును ప్రస్తావనకు తీసుకురాగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఐఎన్ఎల్డీ నాయకుడు ఓం ప్రకాశ్ చౌతాలా ఇంతకన్నా పెద్దవయస్సు వారైనప్పటికి రాజకీయ ఖైదీగా ఉన్నారన్నారు. ప్రభుత్వంగా తామెవరని వేర్వేరుగా చూడమన్నారు.

**సంగారెడ్డి**

## వడ్డెన్నగూడెం లో పర్యటించిన ఎంపీపీ సరళ పుల్లారెడ్డి



సంగారెడ్డి సెప్టెంబర్ 13 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి జిల్లా కంది మండలం లోని వడ్డెన్న గూడెం గ్రామ పంచాయతీలలో 30 రోజుల ప్రణాళికలో భాగంగా కంది మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి సరళ పుల్లారెడ్డి పర్యటించారు. గ్రామంలోని వివిధ అవసరాలను తెలుసుకున్నారు, అనంతరం గ్రామ పంచాయతీ భవనం లో ఆ గ్రామ సర్పంచ్ బి.మానీ భాయి, మోతిలాల్ తో కలిసి గ్రామంలో చేపట్టాల్సిన పనుల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం, మురుగు కాలువలు, హరితహారం తదితర పనులు చేపట్టాలని సూచించారు మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ ప్రధాన ఉపాధ్యాయులు లేనందున ఉపాధ్యాయురాలు పద్మ ను కలిసి పాఠశాల అవసరతలు విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరళ పుల్లారెడ్డి ,ఎంపీడీవో గంగా చారి, మోతిలాల్,లక్ష్మణ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి వి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీవోకే ఆక్రమణకు సైన్యం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది: బిపిన్ రావత్

హైదరాబాద్,సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ): పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో ఉన్న ప్రాంతాలను మోదీ సర్కార్ స్వాధీనం చేసుకుంటుందని రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆర్మీ జనరల్ బిపిన్ రావత్ స్పందించారు. అలాంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, దేశ వ్యవస్థలన్నీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే నడుచుకుంటాయని, ఆర్మీ ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని రావత్ తెలిపారు. పీవోకే అంశంపై కేంద్రం నిర్ణయం తీసుకోవాలన్న అభిప్రాయాన్ని ఆయన స్పష్టంగా వినిపించారు. అయితే ఆ ప్రాంత ప్రజలు శాంతిని నెలకొల్పేందుకు ఆర్మీకి సహకరించాలని బిపిన్ రావత్ అన్నారు. అనేక ఏళ్లుగా ఉగ్రవాదానికి కశ్మీర్ ప్రజలు బలయ్యారని, ఇప్పుడు అక్కడి ప్రజలు శాంతిని నెలకొల్పేందుకు, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని రావత్ తెలిపారు. పీవోకే ప్రాంతాలను భారత్‌లో కలపాలన్న తీర్మానాన్ని 1994లో పార్లమెంట్ ఆమోదించిందని, ఇది అప్పటి ప్రధాని నర్సింహారావు నేతృత్వంలో జరిగిందని ఇటీవల కేంద్ర మంత్రి జితేంద్ర అన్నారు. కేవలం పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశం గురించి మాత్రమే పాక్‌తో చర్చలు చేస్తామని కూడా ఇటీవల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ తెలిపారు.

# మంత్రి వర్గ విస్తరణ ఎఫెక్ట్!

**- బీజేపీ ఎంపీతో టీఆర్ఎస్ ఎమ్మెల్యే భేటీ**

**- పార్టీ మారుతున్నట్లు ప్రచారం.. టీఆర్ఎస్‌లో కలకలం**

హైదరాబాద్, సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ) : తెలంగాణ సీఎం కేసీఆర్ ఇటీవల చేపట్టిన్న కేబినెట్ విస్తరణ టీఆర్ఎస్ పార్టీలో పెద్ద చిచ్చు పెట్టిన విషయం తెలిసిందే. మంత్రి పదవులు ఆశించి భంగపడ్డ ముఖ్య నేతలు తమ అసంతృప్తిని బహిరంగంగానే వెల్లగక్కారు. కేసీఆర్ తనకు ఇచ్చిన మాట తప్పారని నాయిని నరసింహ రెడ్డి, కేబినెట్‌లో మాదిగలకు చోటివ్వలేదని మరో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తన ఆవేదన వ్యక్తం చేశారు.

సీఎం కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి అసంతృప్త ఎమ్మెల్యేలను బుజ్జగించడంతో వారంతా మెత్తబడ్డారు. అయితే, తాజాగా మరో ఎమ్మెల్యే కూడా మంత్రి పదవి దక్కకపోవడంతో అసంతృప్తికి గురైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అధికార పార్టీకి ఆ ఎమ్మెల్యే షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

టీఆర్ఎస్ బోధన్ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ గురువారం నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌తో హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. కాగా మొన్నటి మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించలేదని షకీల్ అసంతృప్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ...అర్వింద్‌తో సమావేశం కావడం తో టీఆర్ఎస్‌లో కలకలం రేపుతోంది. భేటీ అనంతరం షకీల్ పార్టీ మారడంపై స్పందించారు. పార్టీ మారితే మారొచ్చు అంటూ ఫీలర్లు వదిలారు. ఇక మంత్రివర్గంలో స్థానం దక్కని జోగు రామన్న, నాయిని నర్సింహారెడ్డిని టీఆర్ఎస్ అధిష్టానం బుజ్జగించడంతో వారిద్దరూ మెత్తపడ్డారు. నాయిని బహిరంగంగానే తన అసంతృప్తి తెలిపితే, జోగు రామన్న మాత్రం అలక వహించి అజ్ఞాతంలోకి వెళ్లిన విషయం తెలిసిందే. ఇప్పటికే బీజేపీ పలుమార్లు... టీఆర్ఎస్ నేతలు తమతో టచ్‌లో ఉన్నారంటూ బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తోంది. అంతేకాకుండా తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో కొందరు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీజేపీలోకి వెళ్తారని సోషల్ మీడియాలో ఉధృతంగా ప్రచారం జరుగుతోంది. అలాగే త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా బీజేపీ కూడా దూకుడు పెంచింది. పట్టణ ప్రాంతాల్లో కొంత పట్టు ఉన్న ఆ పార్టీ స్థానిక నేతలపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్‌లో కలకలం రేగుతుంది. పార్టీపై ఎవరెవరు అసంతృప్తితో ఉన్నారో వివరాలు సేరించి బుజ్జగించే పనిలో తెరాన అధిష్టానం సిద్ధమవుతున్నట్లు సమాచారం.

**రోడ్లు బాగుంటే..**

# ప్రమాదాలు ఎక్కువ జరుగుతాయని

**- వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కన్నడ డిప్యూటీ సీఎం**

**- మండిపడ్డ ప్రతిపక్షాలు కాంగ్రెస్, జేడీఎస్**

బెంగళూరు, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : మద్యాన్ని డోర్ డెలివరీ చేస్తామంటూ ఇటీవల కర్ణాటకకు చెందిన మంత్రి వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దీనిపై పెద్ద దుమారం రేగడంతో ఆయన బహిరంగంగా క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. ఇప్పుడు ఇదే కోవలోకి ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గోవింద్ కర్జోల్ కూడా చేరారు. అయితే, ఈయన కాస్త శ్రుతి మించి వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రయాణికులను కలవరపెడుతున్న ట్రాఫిక్ జరిమానాల విషయంపై మాట్లాడుతూ రోడ్లు బాగుంటేనే ప్రమాదాలు ఎక్కువ జరుగుతాయని వ్యాఖ్యానించారు.ట్రాఫిక్ జరిమానాలు తగ్గించే విషయమై ఈయన స్పందిస్తూ ఈ మాటలన్నారు.'రాష్ట్రంలో ఏడాదికి పదివేలకుపైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లు సరిగా లేకపోవడం వల్లే జరుగుతున్నాయని మీడియా చిత్రీకరిస్తోందని అన్నారు. కానీ, రోడ్లు సరిగా ఉంటేనే ప్రమాదాలు ఎక్కువగా జరుతున్నాయని నేను నమ్ముతున్నానని, ఎక్కువశాతం ప్రమాదాలు హైవేల మీదనే జరుగుతున్నాయని, అలాగని నేను ఇంత ఎక్కువగా జరిమానాలు వేయడాన్ని సమర్థించడం లేదన్నారు. కేబినెట్ సమావేశంలో వీటిని తగ్గించడంపై చర్చిస్తామని అన్నారు. అయితే ఈయన వ్యాఖ్యలపై ప్రతిపక్ష జేడీఎస్, కాంగ్రెస్ మండిపడ్డాయి. రోడ్లను బాగు చేయించడం కోసం తమ ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయించిందని, భాజపా మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని చురకలంటించాయి. ఈ వ్యాఖ్యలపై సీఎం స్పందించాలని డిమాండ్ చేశాయి.

# కొత్త జరిమానాలను అమలు చెయ్యం

**- రోడ్డు ప్రమాదాలు తగ్గాలని తమ ప్రభుత్వమూ కోరుకుంటుంది**

**- ప్రజల భద్రతకు కట్టుబడి ఉన్నాం**

**- మధ్యప్రదేశ్ సీఎం కమల్‌నాథ్**

భోపాల్, సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ) : కొత్త జరిమానాలు అమలు చేసే ప్రసక్తే లేదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం కమల్‌నాథ్ ట్వీట్ చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గాలని తమ ప్రభుత్వం కూడా కోరుకుంటోందని, ప్రజల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అయితే.. కేంద్రం మోటార్ వెహికల్ చట్టంలో భాగంగా విధించిన కొత్త జరిమానాలను అమలు చేయడం సాధ్యం కాదని తేల్చిచెప్పారు. ప్రజల ఆర్థిక సామర్థ్యం దృష్ట్యా సాధ్యం కాకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్త జరిమా నాలను అమలు చేస్తే తిరోగమనం తప్పదని సీఎం హెచ్చరించారు. కొత్త జరిమానాల వడ్డనపై కేంద్రం మరోసారి పునరాలోచించాలని.. వాహనదారులకు ఊరట కలిగించాలని ఆయన కోరారు. తమ ప్రభుత్వం కూడా అదే విషయమై సమీక్షిస్తోందని మధ్యప్రదేశ్ సీఎం కమల్‌నాథ్ ట్వీట్ చేశారు. అయితే.. కొత్త జరిమానాలను అమలు చేసేందుకు బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా విముఖత వ్యక్తం చేయడం కొసమెరుపు. ట్రాఫిక్ చలాన్లపై బీజేపీ పాలిత రాష్ట్రాలు కొన్ని ఇప్పటికే యూటర్న్ తీసుకునాయి.ట్రాఫిక్ చలాన్లపై కేంద్రం పునరాలోచన చేయకపోతే తామే తగ్గిస్తామని మహారాష్ట్ర, గోవా, కర్ణాటక ప్రభుత్వాలు ప్రకటించాయి. ఇప్పటికే జరిమానాలను సగం మేర గుజరాత్ ప్రభుత్వం తగ్గించింది. గుజరాత్ బాటలోనే రాజస్థాన్, కేరళ, ఢిల్లీ రాష్ట్రాలు కూడా వెళ్లనున్నట్లు తెలిసింది. కొత్త ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయబోమని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అయితే.. రాష్ట్రాల వైఖరిపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ట్రాఫిక్ జరిమానాలు తగ్గిస్తే రాష్ట్రాలే బాధ్యత వహించాలని ఆయన వ్యాఖ్యానించారు. ప్రాణం కంటే డబ్బు ముఖ్యమా?.. జరిమానాలను తగ్గిస్తారా? అని గడ్కరీ రాష్ట్రాలను ప్రశ్నించారు. చట్టాన్ని గౌరవించరా అని రాష్ట్రాల తీరుపై గడ్కరీ అసంతృప్తి వ్యక్తం చేశారు

# కుల్‌భూషణ్‌ను కలవడం కుదరదు!

**- తేల్చిచెప్పిన పాక్ విదేశాంగ ప్రతినిధి మహ్మద్‌ఫైజల్**

న్యూఢిల్లీ, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : భారత నావికా దళ మాజీ అధికారి కుల్‌భూషణ్ జాదవ్ విషయంలో పాకిస్తాన్ తీసుకున్న తాజా నిర్ణయం చర్చనీయాంశమైంది. రెండోసారి కుల్‌భూషణ్‌ను కలిసేందుకు భారత దౌత్య కార్యాలయ అధికారులకు అవకాశం ఇవ్వబోమని పాక్ తేల్చి చెప్పింది. ఈ మేరకు పాక్ విదేశాంగ ప్రతినిధి మహ్మద్ ఫైజల్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఇదిలా ఉంటే.. సెప్టెంబర్ 2న కుల్‌భూషణ్‌ను కలిసేందుకు అనుమతి లభించిన విషయం విదితమే. పాక్ జైలులో ఉన్న జాదవ్‌తో భారత డిప్యూటీ హై కమిషనర్ గౌరవ్ అహ్లువాలియా సెప్టెంబర్ 2న గంట పాటు భేటీ అయ్యారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలపై చర్చించారు. గూఢచర్యం ఆరోపణలతో కుల్‌భూషణ్‌కు పాక్ మిలటరీ కోర్టు మరణ శిక్ష విధించిన సంగతి తెలిసిందే. 2016, మార్చి 3న జాదవ్‌ను బలూచిస్తాన్‌లో పాక్ భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. కుల్‌భూషణ్‌ను కాపాడేందుకు భారత్ శాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కుల్‌భూషణ్‌ను కలిసేందుకు మరోమారు అనుమతి ఇవ్వబోమంటూ పాక్ చేసిన ప్రకటన ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

## పీవోకేపై ప్రభుత్వానిదే నిర్ణయం

**- దేశ వ్యవస్థలన్నీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే నడుచుకుంటాయి**

**- ఆర్మీ జనరల్ బిపిన్ రావత్**

హైదరాబాద్, సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ) : దేశ వ్యవస్థలన్నీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే నడుస్తాయని ఆర్మీ జనరల్ చీఫ్ బిపిన్ రావత్ అన్నారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో ఉన్న ప్రాంతాలను మోదీ సర్కార్ స్వాధీనం చేసుకుంటుందని రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యల పట్ల గురువారం ఆర్మీ జనరల్ బిపిన్ రావత్ స్పందించారు. అలాంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, దేశ వ్యవస్థలన్నీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే నడుచుకుంటాయని, ఆర్మీ ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని రావత్ తెలిపారు. పీవోకే అంశంపై కేంద్రం నిర్ణయం తీసుకోవాలన్న అభిప్రాయాన్ని ఆయన స్పష్టంగా వినిపించారు. అయితే ఆ ప్రాంత ప్రజలు శాంతిని నెలకొల్పేందుకు ఆర్మీకి సహకరించాలని బిపిన్ రావత్ అన్నారు. అనేక ఏళ్లుగా ఉగ్రవాదానికి కశ్మీర్ ప్రజలు బలయ్యారని, ఇప్పుడు అక్కడి ప్రజలు శాంతిని నెలకొల్పేందుకు, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని రావత్ తెలిపారు. పీవోకే ప్రాంతాలను భారత్‌లో కలుపాలన్న తీర్మానాన్ని 1994లో పార్లమెంట్ ఆమోదించిందని, ఇది అప్పటి ప్రధాని నర్సింహారావు నేతృత్వంలో జరిగిందని ఇటీవల కేంద్ర మంత్రి జితేంద్ర అన్నారు. కేవలం పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశం గురించి మాత్రమే పాక్‌తో చర్చలు చేస్తామని కూడా ఇటీవల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ తెలిపారు.

**యురేనియం కొనుక్కోవచ్చు..**

# అడవులను కొనగలామా?

**- ఇప్పటికే మనం నదులను కలుషితం చేశాం**

**- మంచినీటి వనరులు కూడా పూర్తిగా కాలుష్యం బారిన పడుతున్నాయి**

**- మనం పీల్చే గాలి నాణ్యత రోజురోజుకీ క్షీణిస్తోంది**

**- వనరులన్నింటిని నాశనంచేసి ఏం సాధిస్తాం?**

**- అవసరమైతే సోలార్ ఎనర్జీని వినియోగంలోకి తీసుకొద్దాం**

**- ట్విటర్‌లో సినీహీరో విజయ్ దేవరకొండ ఆవేదన**

హైదరాబాద్, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : నల్లమలలో యురేనియం తవ్వకాలను చేపట్టాలనే ప్రభుత్వ నిర్ణయం తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటికే ప్రతిపక్షాల నాయకులతోపాటు పర్యావరణవేత్తలు, సినీ నటులు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నల్లమల అడవుల్లో యురేనియం తవ్వకాలతో పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని.. జీవవైవిధ్యం నాశనమవుతుందని ఆవేదన చెందుతున్నారు. యురేనియం తవ్వకాలతో క్యాన్సర్, మూత్రపిండ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని చెబుతున్నారు. తాజాగా సినీ నటుడు విజయ్ దేవరకొండ కూడా యురేనియం తవ్వకాలపై స్పందించారు. సేవ్ నల్లమల ఉద్యమానికి మద్దతు తెలుపుతూ గురువారం ఓ ట్వీట్ చేశారు. 20వేల ఎకరాల్లో ఉన్న నల్లమల అడవి యురేనియం తవ్వకాలతో నాశనం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే మనం నదులను కలుషితం చేశామని, కొన్ని ప్రాంతాలను వరదలు ముంచెత్తుతుంటే.. కొన్ని నగరాలు నీరు దొరకక అల్లాడుతున్నాయి. మంచినీటి వనరులు కూడా పూర్తిగా కాలుష్యం బారిన పడుతున్నాయి. అన్నిచోట్లా మనం పీల్చే గాలి నాణ్యత రోజురోజుకీ క్షీణిస్తోందన్నారు. ఒకదాని తర్వాత ఒకటి వనరులను అన్నింటినీ నాశనం చేసుకుంటూ వెళ్తున్నామన్నారు. ఇప్పుడు పచ్చని నల్లమల అడవులపైనా మన కన్ను పడిందని, యురేనియం లాంటి పునరుత్పత్తి లేని వనరుల కోసం అడవులను నాశనం చేసుకుంటామా అంటూ విజయ్ ట్వీట్ చేశారు. అవసరమైతే యురేనియం కొనుక్కోవచ్చు, కానీ అడవులను కొనగలమా..అంటూ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. అవసరమైతే సోలార్ ఎనర్జీని వినియోగంలోకి తీసుకొద్దామని, ప్రతి ఇంటిపై కప్పు మీద సోలార్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని తప్పనిసరి చేద్దాం అంటూ పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు లేనప్పుడు యురేనియంను, ఎలక్ట్రిటీని ఏం చేసుకుంటాం..? మిగిలిన కొద్దిపాటి వనరులను కూడా నాశనం చేసి ఏం సాధిస్తామని ప్రశ్నించారు. నల్లమలను కాపాడుకుందాం అంటూ విజయ్ ట్వీట్ చేశారు. విజయ్ చేసిన ఇప్పుడు వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌పై మద్దతుగా రీట్వీట్‌లు చేస్తున్నారు.

# గృహహింస కేసులో యువరాజ్‌కు ఊరట

**- ఫిర్యాదులన్నీ అవాస్తవమని అంగీకరించిన ఆకాంక్ష శర్మ**

న్యూఢిల్లీ, సెప్టెంబర్13(ఆంఎన్ఎ) : టీమిండియా ప్రపంచ కప్‌ల హీరో యువరాజ్‌సింగ్‌కు గృహహింస కేసులో ఊరట లభించింది. అతడిపై చేసిన ఆరోపణలు, ఫిర్యాదులన్నీ అవాస్తవాలని కేసు పెట్టిన ఆకాంక్ష శర్మ అంగీకరించిందని యువీ కుటుంబ సభ్యులు వెల్లడించారు. దేశంలో కోట్లాది మంది ప్రేమించే యువీ పేరును దురుద్దేశపూర్వకంగానే కేసులోకి లాగారని పేర్కొన్నారు. ఇప్పుడు అతడు ప్రశాంతంగా ఉండగలడని తెలిపారు.యువీ సోదరుడు జొరావర్ సింగ్ సతీమణి ఆకాంక్ష సింగ్. పెళ్లైన ఆర్నెళ్లకే వీరిద్దరి మధ్య విభేదాలు పొడసూపాయి. ఈ నేపథ్యంలో భర్త సహా యువీ, అతడి తల్లి షబ్నమ్‌పై ఆకాంక్ష 2017, అక్టోబర్‌లో గృహహింస కేసు పెట్టింది. ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో వీరిద్దరికీ కోర్టు విడాకులు మంజూరు చేసింది. చట్టం నుంచి తప్పించుకోలేనని తెలుసుకున్న మిస్ ఆకాంక్ష సింగ్ తాను చేసిన ఆరోపణలు, ఫిర్యాదులు అవాస్తవమని అంగీకరించింది. వాటిని ఉపసంహరించుకుంది. ఈ దేశంలో యువరాజ్ సింగ్‌కు కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. అతడి పేరును అడ్డంపెట్టుకొని మా కుటుంబ సభ్యులను లక్ష్యంగా ఎంచుకుంది. గృహహింస కేసుతో యువీ ప్రతిష్ఠకు భంగం కలిగించింది. అన్యాయ ప్రయోజనం (అన్‌ఫెయిర్ అడ్వాంటేజ్) పొందాలని చూసింది. యువీని చూసి మేం గర్విస్తున్నామని, దేవుడిపై నమ్మకంతో అతడు చట్టం, న్యాయవ్యవస్థపై పోరాడాడని యువీ కుటుంబ సభ్యులు ఓ ప్రకటన విడుదల చేశారు.

## విమోచనను అవహేళన చేయరాదు: బిజెపి

వరంగల్,సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ): విమోచనను అవహేళన చేస్తున్న టిఆర్ఎస్ భవిష్యతలో ప్రజలకు సమాధానం చెప్పుకోక తప్పదని బిజెపి మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు. సిఎం కెసిఆర్ తక్షణం విమోచన దినోత్సవంపై అధికారిక ప్రకటన చేయాలన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే తెరాస పాటిస్తుందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు పాలనను గాలికి వదిలేశారన్నారు. ప్రభుత్వం మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించకపోవడం హేయమైన చర్య అని ఆరోపించారు.

# కొత్త జరిమానాలు అమలు చేయ్యలేం!

**- కొత్తచట్టంపై చేతులెత్తేస్తోన్న రాష్ట్రాలు**

**- ముందు వరుసలో బీజేపీ పాలిత ప్రాంతాలు**

**- తలలు పట్టుకుంటోన్న కేంద్రం..!**

న్యూఢిల్లీ, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : నూతన జరిమానాలు మేం అమలు చెయ్యలేం.. మా రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.. అంటూ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెస్తున్న కొత్త ట్రాఫిక్ జరిమానాలపై రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తేస్తున్నాయి. ఈ ప్రక్రియలో ముందు వరుసలో బీజేపీ పాలిత రాష్ట్రాలే ఉండటంతో కేంద్ర ప్రభుత్వం తలలు పట్టుకుంది. నిజానికి మోటార్ వాహనాల సవరణ చట్టం అమల్లోకి వచ్చేముందే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ప్రమాదాలు తగ్గించడానికంటూ ట్రాఫిక్ నిబంధనల అతిక్రమణపై భారీ జరిమానాలు విధించాలన్న కేంద్రం అనాలోచిత చర్యపై దేశపౌరులు భగ్గుమన్నారు. సోషల్ మీడియాలో కొత్త జరిమానాలకు వ్యతిరేకంగా తీవ్రంగా స్పందించారు. ముందు గుంతలు లేని రోడ్లు, మెరుగైన సౌకర్యాలు కల్పించి అప్పుడు జరిమానాలు విధించమని ట్రోల్ చేశారు. అయినా ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా ఈ నెల ఒకటో తేదీ నుంచి కొత్త చట్టం అమలు ప్రారంభించింది. ఓవర్ లోడ్, అతివేగం, హెల్మెట్ లేకపోవడం వంటి తప్పులకు వేలు, లక్షల్లో వేసిన జరిమానాలు చేసి ప్రయాణికులు బెంబేలెత్తిపోయారు. భారీ జరిమానాలు కట్టలేక వాహనదారులు పోలీసులకు వెహికల్స్ అప్పజెప్పి వెళ్లిపోయిన సంఘటనలూ జరిగాయి. ప్రయాణమంటేనే ప్రజలు భయపడే పరిస్థితి కల్పించింది కొత్త చట్టం. విమర్శలను లెక్కచేయకుండా కేంద్రం కొత్త జరిమానాలు అమలుచేస్తున్నప్పటికీ, ప్రజాగ్రహం గమనించిన రాష్ట్రాలు ఆ బాటలో నడవడానికి సందేహించాయి. అందరికన్నా ముందుగా గుజరాత్ మేల్కొంది. జరిమానాలను డెబ్బై శాతం తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రజల ఆగ్రహం, గుజరాత్ నిర్ణయం తర్వాత కూడా కేంద్రం తప్పుతెలుసుకోలేదు. కేంద్ర రవాణాశాఖా మంత్రి నితిన్ గడ్కరీ కొత్త చట్టాన్ని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. చట్టం లేకపోతే భయం ఎలా వస్తుందని, భారీగా జరిమానాలు పడుతుందన్న భయంతో ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారని గడ్కరీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రాలకు మరింత ఆగ్రహాన్ని తెప్పించాయి. బీజేపీపై ఎప్పుడూ ఒంటికాలుతో లేచే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తమ రాష్ట్రంలో మోటార్ వెహికల్ సవరణ చట్టం అమలుచేయబోమని తేల్చిచెప్పేశారు. బీజేపీయేతర రాష్ట్రాలే కాకుండా, బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా కొత్తచట్టంపై తీవ్ర వ్యతిరేకత వస్తున్న విషయం గమనించిన కేంద్రం ఎట్టకేలకు కాస్త వెనక్కి తగ్గింది. రవాణా కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి జాబితాలో ఉంటుంది కాబట్టి చట్టాన్ని యథాతథంగా అనుసరించాలా లేదా అన్నది రాష్ట్రాల ఇష్టమని, కేంద్రం నిర్ణయాన్ని బలవంతంగా రుద్దబోమని నితిన్ గడ్కరీ చెప్పారు. ఆయన వ్యాఖ్యలతో ఊపిరి పీల్చుకున్న రాష్ట్రాలు జరిమానాలను భారీగా తగ్గించేందుకు సిద్ధమయ్యాయి. మహారాష్ట్ర, కర్నాటక, గోవా, ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్‌తో పాటు పలు బీజేపీ రాష్ట్రాలు జరిమానాల తగ్గింపు దిశగా చర్యలు చేపట్టాయి. ప్రయాణికుల జేబులకు చిల్లులు పెట్టే ఈ కొత్త చట్టంపై కేంద్రం కూడా వెనక్కితగ్గి జరిమానాలను భారీగా తగ్గిస్తూ మళ్లీ సవరణలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల బరిలోకి రెజ్లర్ బబితా!

**- హరియాణ నుంచి పోటీ చేయనున్న బబితా?**

చండీగఢ్, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ) : ప్రముఖ రెజ్లర్ బబితా ఫొగట్ రాజకీయాల్లోకి అడుగు పెట్టనున్నారు. త్వరలో హరియాణాలో జరిగే ఎన్నికల్లో ఆయన ఆమె బరిలోకి దిగనున్నట్లు సమాచారం. గతనెలలో ఈమె రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సమక్షంలో బబిత, ఆమె తండ్రి మహవీర్ సింగ్ ఫొగట్ భాజపాలో చేరారు. ఈ నేపథ్యంలో ఆమె ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఇందుకోసం ఆమె పోలీస్ ఉద్యోగాన్ని కూడా వదిలిపెట్టేశారు. ఇటీవలే తన ఇన్‌స్పెక్టర్ ఉద్యోగానికి రాజీనామా చేశారు. హరియాణ పోలీసుశాఖ కూడా ఆమె రాజీనామాను ఆమోదించింది. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆమె బార్డా లేదా చార్ఖీ నుంచి పోటీ చేసే అవకాశముంది.కశ్మీర్ అమ్మాయిల గురించి హరియణా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆమె ఖట్టర్‌కు మద్దతు పలికారు. కశ్మీర్ నుంచి కూడా అందమైన అమ్మాయిలను కోడళ్లుగా తెచ్చుకోవచ్చన్న ఆయన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని బబిత ట్వీట్ చేశారు. అంతకు ముందు కశ్మీర్‌కు ఆర్టికల్ 370 రద్దుపైనా ఆమె స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని భాజపా ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఖట్టర్ నేతృత్వంలోని హరియాణ ప్రభుత్వం కూడా చాలా పారదర్శకంగా పనిచేస్తోందని ట్వీట్ చేశారు.

క్రీడలు

# భారత్‌లో క్రికెట్‌ను ఆరాధిస్తారు

## - ప్రపంచ క్రికెట్‌లో టీమిండియా ప్రదర్శన బాగుంది
## - ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ గిల్‌క్రిస్ట్
## - కర్నూలు జిల్లాలో సందడి చేసిన గిల్‌క్రిస్ట్ సందడి

కర్నూలు, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : భారత్‌లో క్రికెట్‌ను ఆరాధిస్తారని ఆసీస్ వెటరన్ క్రికెటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ అన్నాడు. గురువారం కర్నూల్ జిల్లా తుగ్గలి మండలంలో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ గిల్ క్రిస్ట్ సందడి చేశారు. పగిడిరాయిలో విలేజ్ ఎనర్జీ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయంతో పేదల గృహాలకు సౌరవిద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గిల్ క్రిస్ట్ ప్రారంభించారు. అనంతరం జెడ్పీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడారు. అంతకు ముందు కర్నూలు జిల్లా పర్యటనకు వస్తుండగా అనంతపురంలో పర్యటించాడు. ఆర్డీటీ క్రికెట్ స్టేడియాన్ని ఆడమ్ సందర్శించాడు. స్టేడియంలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నారన్నాడు. ఆర్డీటీ క్రికెట్ స్టేడియం అద్భుతంగా ఉందని ప్రశంసించాడు. భారత క్రికెట్ జట్టు ప్రదర్శనపైనా ఆడమ్ మాట్లాడారు. ప్రపంచ క్రికెట్‌లో టీమిండియా ప్రదర్శన చాలా బాగుందని కితాబిచ్చాడు. మిగిలిన జట్లతో పోలిస్తే టీమిండియా ప్రమాదకర జట్టుగా అభివర్ణించాడు. కాలానుగుణంగా మార్పులు వస్తుంటాయని, తమ జట్టు ఫీల్డింగ్‌లో పేలవంగా ఉందని ఆసీస్ జట్టును ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామం సోలార్ విద్యుత్ ఏర్పాటుకు పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైంది. విలేజ్ ఎనర్జీ సంస్థ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు క్రికెటర్ గిల్‌క్రిస్ట్ ఇక్కడకు వచ్చారు. ఆయన వెంట ఆర్డీటీ ప్రతినిధులు మాంచో ఫెర్రర్ తదితరులు ఉన్నారు.



# మేరికోమ్‌కు పద్మవిభూషణ్

న్యూఢిల్లీ: అంతర్జాతీయ వేదికలపై దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా అద్భుతంగా రాణిస్తున్న క్రీడాకారుల ప్రతిభకు తగిన గుర్తింపు దక్కబోతున్నది. ప్రతిష్ఠాత్మక రియో(2016) ఒలింపిక్స్‌లో రజతంతో పాటు ఇటీవల ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో పసిడి పతకంతో చరిత్ర సృష్టించిన భారత బ్మాడ్మింటన్ క్వీన్ పీవీ సింధు ఖాతాలో మరో అవార్డు చేరబోతున్నది. దేశ యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ బ్యాడ్మింటన్‌లో అనితరసాధ్యమైన విజయాలు అందుకుంటున్న సింధును దేశ మూడో అత్యున్నత పౌర పురస్కారం పద్మభూషణ్ అవార్డుకు కేంద్ర క్రీడాశాఖ గురువారం సిఫారసు చేసింది. 2017లో అవార్డుకు సింధు పేరును ప్రతిపాదించినా తుది జాబితాలో పేరు లేకపోవడంతో పురస్కారం దక్కలేదు. తొలిసారి 2015లో ఈ తెలుగు షట్లర్ పద్మశ్రీ అవార్డును సొంతం చేసుకుంది. మరోవైపు ప్రపంచ బాక్సింగ్‌లో తనదైన ముద్రవేసిన మేరికోమ్‌ను రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ అవార్డుకు ప్రతిపాదించారు. ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఒక క్రీడాకారిణి పేరును సిఫారసు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం.

2006లో పద్మశ్రీ, 2013లో పద్మభూషణ్ అవార్డు అందుకున్న మేరి ఇప్పటి వరకు ఆరుసార్లు ప్రపంచ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. వీరితో పాటు పద్మశ్రీ అవార్డు కోసం వినేశ్ ఫోగట్(రెజ్లింగ్), మనికా బాత్రా(టీటీ), హర్మన్‌ప్రీత్‌కౌర్(క్రికెట్), రాణి రాంపాల్(హాకీ), సుమ షిరూర్(షూటింగ్), కవల పర్వతారోహకులు తషీ, నుంగ్షీ మాలిక్, తరుణ్‌దీప్ రాయ్(ఆర్చరీ), ఎంపీ గణేశ్(హాకీ) పేర్లను క్రీడాశాఖ ప్రతిపాదించింది. మొత్తంగా 11 మందిలో ఏడుగురు మహిళలు అవార్డుల బరిలో ఉండటం ఇదే తొలిసారి. ఇదిలా ఉంటే ఎంపిక చేసిన జాబితాను అవార్డుల కమిటీకి పంపించలేదని ఇంకా మంత్రి కిరణ్ రిజిజు అనుమతి కూడా పొందాల్సి ఉందని క్రీడాశాఖ వర్గాలు పేర్కొన్నాయి. వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవం రోజు అవార్డు విజేతలెవరో తెలుస్తుంది.

# రాహుల్‌పై వేటు.. గిల్‌కు చోటు




న్యూఢిల్లీ : టెస్టుల్లో వరుసగా విఫలమవుతున్న టీమ్‌ఇండియా ఓపెనర్ కేఎల్ రాహుల్‌పై వేటుపడగా.. భారత్-ఏ తరఫున అదరగొడుతున్న యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ ప్రతిఫలాన్ని పొందాడు. దక్షిణాఫ్రికాతో వచ్చే నెల సొంతగడ్డపై జరిగే మూడు టెస్టుల సిరీస్ కోసం జట్టును ఎమ్మెస్కే ప్రసాద్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. విండీస్‌తో టెస్టు సిరీస్‌లో ఘోరంగా విఫలమవడంతో రాహుల్‌ను జట్టు నుంచి తప్పించారు. దీంతో ఓపెనర్‌గా రోహిత్ శర్మకు మార్గం సుగమం అయింది. టెస్టుల్లో ఇన్నింగ్స్ ఆరంభించే అవకాశాన్ని హిట్‌మ్యాన్‌కు ఇస్తున్నట్టు చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ స్పష్టం చేశాడు. కేఎల్ రాహుల్ ప్రతిభావంతుడు. కాకపోతే టెస్టుల్లో అతడి ప్రదర్శన పడిపోయింది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఓపెనర్‌గా రోహిత్‌శర్మ అద్భుతంగా ఆడుతున్నాడు. టెస్టుల్లోనూ అదే ప్రదర్శన చేస్తాడని ఆశిస్తున్నాం అని ఎమ్మెస్కే అన్నాడు. క్రికెట్‌లో రాణిస్తే రాహు ల్ మళ్లీ టెస్టు జట్టులోకి రావచ్చని స్పష్టం చేశాడు. మూడు, నాలుగు స్థానాల్లో టీమ్‌ఇండియా నయావాల్ చతేశ్వర్ పుజార, కెప్టెన్ కోహ్లీ ఉన్నారు. విండీస్‌తో సిరీస్‌లో భీకరఫామ్ కనబరిచిన తెలుగు ప్లేయర్ హనుమ విహారి, అజింక్య రహానే అదే జోరును కొనసాగించాలని పట్టుదలగా ఉన్నారు. తుది జట్టు కూర్పు సంక్లిష్టంగా మారుతుందని భావించిన సెలెక్టర్లు.. సిరీస్‌లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు చోటు కల్పించలేదు. వికెట్ కీపర్లుగా రిషభ్ పంత్, వృద్ధిమాన్ సాహా ఎంపికయ్యారు. అయితే, విండీస్‌తో పేలవ ప్రదర్శనను దృష్టిలో ఉంచుకొని సఫారీలతో టెస్టులకు తుదిజట్టులో సాహాను తీసుకునే అవకాశముంది.

శుభ్‌మన్ గిల్ కొంతకాలంగా భీకరఫామ్‌లో ఉన్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన అతడు దాదాపు 74 బ్యాటింగ్ సగటుతో 1443 పరుగులు చేశాడు. 2018-19 రంజీ సీజన్‌లో పంజాబ్ తరఫున టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. అలాగే గత నెల మొదట్లో విండీస్-ఏతో జరిగిన అనధికార టెస్టులో భారత్-ఏ జట్టు 14/3తో కష్టాల్లో ఉన్న తరుణంలో బరిలోకి దిగి ఏకంగా ద్విశతకం(248 బంతుల్లో 204) చేసి జట్టును గట్టెక్కించాడు. అయితే, వెస్టిండీస్ పర్యటనలో ఏదో ఒక ఫార్మాట్‌లో సీనియర్ జట్టులో చోటు దక్కుతుందని ఆశించిన గిల్‌కు నిరాశ ఎదురైంది. ఆ సమయంలో బహిరంగంగానే అతడు అసంతృప్తి వ్యక్తం చేశాడు. దక్షిణాఫ్రికా-ఏతో జరిగిన తొలి అనధికార టెస్టులోనూ కెప్టెన్‌గా ఉన్న శుభ్‌మన్ 90 పరుగులు చేసి గెలుపులో కీలకపాత్ర పోషించాడు. దీంతో సెలెక్టర్లు అతడికి సఫారీలతో సుదీర్ఘ ఫార్మాట్ సిరీస్‌కు అవకాశమిచ్చారు. టీమ్‌ఇండియా తరఫున టెస్టులు ఆడాలన్న కలను ఈ సిరీస్‌తో శుభ్‌మన్ తీర్చుకోనున్నాడు.

దక్షిణాఫ్రికాతో బోర్డ్ ప్రెసిడెంట్ ఎలెవెన్ జట్టు మూడు రోజుల(ఈ నెల 26-28) సన్నాహక మ్యాచ్‌లో తలపడనుంది. ఈ బోర్డు ఎలెవెన్ జట్టుకు రోహిత్ శర్మ సారథ్యం వహించనున్నాడు. తెలుగు ఆటగాడు కేఎస్ భరత్ సహా యువఆటగాళ్లు ప్రియాంక్ పంచల్, అభిమన్యు ఈశ్వరన్‌తో పాటు మరి కొందరు జట్టులో చోటు దక్కించుకున్నారు.

ఓపెనర్ ఎవరు..?

జట్టులోకి కేఎల్ రాహుల్ స్థానంలో శుభ్‌మన్ గిల్ వచ్చాడు. ఇక మరో ఓపెనర్‌గా మయాంక్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. మరి రోహిత్ శర్మతో ఇన్నింగ్స్‌ను ఎవరు ఆరంభించనున్నారన్నది ఆసక్తికరంగా మారబోతున్నది. రోహిత్-గిల్‌ను ఓపెనర్లుగా పంపి కొత్త కాంబినేషన్‌ను ప్రయోగించాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తే.. మయాంక్‌కు తుదిజట్టులో చోటు కష్టమవుతుంది. అయితే గిల్‌ను ఓపెనింగ్‌తో పాటు మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా పరిగణిస్తామని ఎమ్మెస్కే చెప్పాడు.

ఉమేశ్‌కు మొండిచేయి

వెస్టిండీస్ పర్యటనలో టెస్టు సిరీస్‌కు కోసం ఎంపికైనా ఒక్కమ్యాచ్‌లోనూ తుదిజట్టులో చోటు దక్కని పేసర్ ఉమేశ్ యాదవ్‌ను సెలెక్టర్లు పక్కనపెట్టారు. స్వదేశంలో పిచ్‌లు స్పిన్‌కు అనుకూలించనున్న నేపథ్యంలో తుదిజట్టులో ఎలాగూ నలుగురు పేసర్లు ఉండే అవకాశం లేదు. దీంతో ఉమేశ్‌కు నిరాశ ఎదురైంది. సఫారీలతో టెస్టులకు పేసర్లుగా వెస్టిండీస్‌పై నిప్పులు చెరిగిన బుమ్రా, ఇషాంత్ సహా షమీ ఎంపికయ్యారు. ఇక స్పిన్నర్లుగా రవిచంద్రన్ అశ్విన్, జడేజా, కుల్‌దీప్ యాదవ్‌లు చోటు దక్కించుకున్నారు.

సిరీస్‌లు సాగేదిలా..

మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా ఈ నెల 15న దక్షిణాఫ్రికాతో ధర్మశాల వేదికగా టీమ్‌ఇండియా తలడనుంది. ఆ తర్వాత మొహాలీ(18వ తేదీ), బెంగళూరు(22వ తేదీ)లో తదుపరి మ్యాచ్‌లు జరుగుతాయి. మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా వచ్చే నెల 2 నుంచి సఫారీలతో తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. తొలి టెస్టు విశాఖపట్నం (2-6వ తేదీ) వేదికగా జరుగనుంది. చివరి రెండు టెస్టులు పుణె(10-14), రాంచీ(19-23)ల్లో జరుగుతాయి.

టెస్టు జట్టువిరాట్ కోహ్లీ(కెప్టెన్), మయాంక్ అగర్వాల్, రోహిత్‌శర్మ, పుజార, అంజిక్య రహానే(వైస్-కెప్టెన్), హనుమ విహారి, రిషభ్ పంత్(వికెట్ కీపర్), వద్ధిమాన్ సాహా(వికెట్ కీపర్), అశ్విన్, జడేజ, కుల్‌దీప్ యాదవ్, షమీ, బుమ్రా, ఇషాంత్, శుభ్‌మన్ గిల్

# తెలంగాణలో డెంగ్యూ లేదు

## - సెలువులు తీసుకోకుండా వైద్యులు సేవలందిస్తున్నారు
## - ఎక్కడా మందుల కొరతలేదు
## - ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయి
## - వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్
## - జగిత్యాలలో మంత్రుల కాన్వాయ్‌ను అడ్డుకున్న రైతులు

కరీంనగర్, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : రాష్టంలో ఎక్కడా డెంగ్యూ జ్వరాలు లేవని ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. కేవలం మలేరియా, టైఫాయిడ్ మాత్రమే ఉన్నాయని చెప్పారు. పెద్దపల్లి కలెక్టరేట్‌లో రోటా వైరస్ వ్యాక్సిన్లను శుక్రవారం ఈటల రాజేందర్ ప్రారంభించి పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడారు... రాష్ట్రంలో వైరల్ జ్వరాలు ఉన్నాయని, కానీ డెంగ్యూ జ్వరాలు లేవని చెప్పుకొచ్చారు. రాజకీయ పార్టీలు భూతద్దంతో చూస్తున్నాయని విమర్శించారు. వైద్యులు సెలవులు కూడా రద్దు చేసుకుని రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో మందుల కొరత లేదన్నారు. రాష్ట వ్యాప్తంగా డయాలసిస్ రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని వివరించారు. వారికి కూడా పెన్షన్ అందే విధంగా కృషి చేస్తానన్నారు. సమైక్య రాష్ట్రంలో ఒక్క మెడికల్ కాలేజీ రాలేదని.. తెలంగాణ వచ్చాక నాలుగు మెడికల్ కళాశాలలు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గోదావరిఖని లేదా మంచిర్యాలలో మెడికల్ కళాశాల ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగాన్ని బీజేపీ శ్రేణులు అడ్డుకున్నారు. గోదావరిఖనిలోనే మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలంటూ ఈటల ప్రసంగాన్ని అడ్డుకున్నారు. మంచిర్యాలలో ఏర్పాటు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. దీంతో తప్పకుండా గోదావరిఖనిలోనే మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి, కొప్పుల, జడ్పీ చైర్మన్ పుట్టా మధు, ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, జిల్లా కలెక్టర్ శ్రీ దేవసేన పాల్గొన్నారు.

మంత్రుల కాన్వాయ్‌ని గైరావ్ చేసిన స్థానికులు..

హన్మంత్‌పూర్‌లో 30రోజుల ప్రణాళిక కార్యక్రమానికి వెళ్తున్న మంత్రులు కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి కాన్వాయ్‌ను జగిత్యాలలోని కోడిమ్యాలలో రైతులు అడ్డగించి తమ సమస్యలు పరిష్కరించాలని నిలదీశారు. తమకు సాగునీటిని అందించాలంటూ రామ్‌నగర్ రైతులు మంత్రుల కాన్వాయ్‌ను అడ్డుకుని ఘొరావ్ చేశారు. అంతేకాదు, కొండగట్టు బస్సు ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నినాదాలు చేశారు. కొండగట్టు బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు వెంటనే పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఆరు కుటుంబాలకు రావలసిన పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వెంటనే ఇవ్వాలని రోడ్డుపై బైటాయించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో మండలంలోని చెరువులు, కుంటలు నింపాలని ఆందోళన చేపట్టారు. 15నిమిషాల పాటు మంత్రుల వాహనాలను ఎటూ కదలనీయకుండా అడ్డగించారు. ఆందోళన కారులను పోలీసులు బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. అనంతరం పోలీసు బందోబస్తు మధ్య మంత్రులు అక్కడి నుంచి వెళ్లిపోయారు




జగిత్యాల జిల్లా కొడిమ్యాల వద్ద మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను అడ్డుకున్న గ్రామస్థులు

# బొలెరో బోల్తా: బయటపడ్డ గంజాయి

ఖమ్మం,సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ): కారేపల్లి మండలం గాంధీనగర్ వద్ద పోలీసులు 100కిలోల గంజాయిని గుర్తించారు. కొబ్బరి బొండాలు తరలిస్తున్న బొలేరో వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ప్రమాద సమయంలో వాహనంలో 100 కిలోల గంజాయి బయట పడింది. వాహనదారుడు గంజాయిని కొబ్బరి బొండాల మధ్య పెట్టి తరలిస్తున్నాడు. కాగా ప్రమాదం అనంతరం డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యాడు. పోలీసులు వాహనాన్ని సీజ్ చేసి దర్యాప్తు చేపట్టారు. కొబ్బరి బోండాల మాటులన గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. ప్రమాదం కారణంగా వ్యవహారం బయటపడిందన్నారు.

# ఐసీఐసీఐ బ్యాంక్‌కు సెబీ షాక్

## వివరాలు దాచినందుకు జరిమానా

ముంబై,సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ): దేశంలోని అతిపెద్ద ప్రయివేటు బ్యాంకు ఐసీఐసీఐ బ్యాంకునకు సెబీ షాకిచ్చింది. ఒప్పందాలను దాచి పెట్టిందన్న కారణంతో సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛ్సేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) బ్యాంకుతో పాటు, దాని కంప్లెయిన్స్ అధికారి సందీప్ బాత్రాకు భారీ జరిమానా విధించింది. ప్రధానంగా బ్యాంక్ ఆఫ్ రాజస్థాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రిపోర్టు చేయడంలో ఆలస్యం, ఇతర కొన్ని ముఖ?యమైన విషయాలను బహిర్గతం చేయడంలో లోపాల కారణంగా బ్యాంకునకు రూ. 10లక్షలు, సందీప్ బాత్రాకు రూ. 2 లక్షలు మొత్తం రూ.12 లక్షల జరిమానా విధించింది. కాగా 2010, మే 18న బ్యాంక్ ఆఫ్ రాజస్థాన్‌తో ఐసీఐసీఐ బ్యాంకు బైండిగ్ ఇంప్లిమెంటేషన్ ఒప?పందానికి సంతకాలు చేసింది.

# ఇనుప సామాన్ల షాపులో పేలుడు

## - ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు
## - సూర్యాపేట అయ్యప్ప ఆలయం సమీపంలో ఘటన

సూర్యాపేట, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : పాత ఇనుప సామాన్ల దుకాణంలో పేలుడు సంభవించి ఒకరు మృతిచెండగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సూర్యాపేట పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో గల ఇనుప సామాన్ల షాపులో శుక్రవారం సంభవించింది. పేలుడులో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని వైద్యం కోసం హాస్పిటల్‌కు తరలించారు. ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీన చేరుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. షాపులో పనిచేస్తున్న సాహు అనేక కార్మికుడు మృతిచెందగా, మరో కార్మికుడు సల్మాన్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడికి కన్నుకు తీవ్రగాయమైనట్టు వైద్యులు తెలిపారు. వీరిద్దరినీ మధ్యప్రదేశ్‌కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఉపాధి కోసం అక్కడ నుంచి వచ్చిన యువకులు, ఇనుప సామాన్ల షాపులో పనిచేస్తున్నారు. ఒక్కసారిగా పేలుడు జరగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల భయాందోళనకు గురయ్యారు. మంటలు వ్యాపించకుండా అదుపులోకి తెచ్చారు.

# చిన్మయానందను విచారించిన పోలీసులు

## - అర్ధరాత్రి వరకు అత్యాచార కేసులో విచారణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ) : షాజహాన్పూర్ అత్యాచారం కేసులో మాజీ కేంద్ర మంత్రి చిన్మయానందను ఉత్తరప్రదేశ్ పోలీసులు సుమారు ఏడు గంటల పాటు విచారించారు. అంతేకాకుండా ఆశ్రమాన్ని మూసివేసింది. ఓ న్యాయ విద్యార్థిపై చిన్మయానంద అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసులో గురువారం రాత్రి యూపీ పోలీసులు విచారణ చేపట్టారు. రాత్రి ఒంటగంట వరకు విచారణ కొనసాగింది. గురువారం సాయంత్రం చిన్మయానంద ఆశ్రమానికి వెళ్లిన పోలీస్ అధికారు.. సాయంత్రం 6:30 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ప్రశ్నించారు. అనంతరం శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో చిన్మయానందకు కేవలం ఒకే ఒక్క గది ఉంచి మిగతా ఆశ్రమానికి సీల్ వేశారు. అయితే ఈ కేసులో ఇప్పటి వరకు చిన్మయానందపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. ఇదిలాఉంటే చిన్మయానంద పోలీసులు విచారణకు సహకరిస్తున్నట్లు ఆయన లాయర్ తెలిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ న్యాయశాస్త్ర విద్యార్థిని చిన్మయానంద తనను బెదిరించాడని, వీడియోలు తీసి, అత్యాచారం చేశాడని ఆరోపించింది. పోలీసులు విచారణలో ఆమె ఈ విషయాలను వెల్లడించింది. కానీ ఆ రాజకీయ నేతపై ఎటువంటి ఫిర్యాదు నమోదు కాలేదన్నారు. ఒక సంవత్సరం పాటు తనను లైంగికంగా వేధించాడని న్యాయ విద్యార్థిని పోలీసులకు చెప్పింది. చిన్నయానంద పేరిట యూపీలో అనేక ఆశ్రమాలు, విద్యాసంస్థలు ఉన్నాయి. సుప్రీంకోర్టు నియమితి సిట్ ముందు కూడా ఆ విద్యార్థిని బీజేపీ నేతపై ఆరోపణలు చేసింది. షహజాన్‌పూర్ కాలేజీలో చేరే ముందు చిన్మయానందను కలిశానని, అప్పుడు అతను ఫోన్ నెంబర్ తీసుకున్నాడని, కాలేజీ లైబ్రరీలో ఉద్యోగం కూడా ఆఫర్ చేశాడని ఆమె తెలిపింది. తొలతు హాస్టల్‌లో సీటు ఇప్పిండాని, ఆ తర్వాత ఆశ్రమానికి రమ్మన్నాడని చెప్పింది. హాస్టల్‌లో స్నానం చేస్తుంటే వీడియో తీసి తనను బ్లాక్‌మెయిల్ చేశాడని తెలిపింది. ఆ తర్వాత రేప్ చేసి వీడియో తీసి కూడా పదేపదే మోసం చేశాడని లా విద్యార్థిని కోర్టు కమిటీ ముందు వెల్లడించింది. తాను వీడియో ఆధారం సమర్పించినప్పటికీ సిట్ పోలీసులు చిన్మయానందపై చర్యలు తీసుకోలేదంటూ ఇటీవల ఆవేదన వ్యక్తం చేసింది. ఇదిలాఉంటే చిన్మయానంద తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ లైవ్ వీడియో విడుల చేసిన బాధితురాలు అనంతరం కనిపించకుండా పోయిన సంగతి తెలిసిందే. ఆమె రాజస్థాన్‌లో ఉన్నట్టు ఇటీవల యూపీ పోలీసులు గుర్తించారు.

సినిమా




# ఫుల్ బిజీగా నాగచైతన్య

ఇటీవల 'మజిలీ'తో విజయం అందుకున్న అక్కినేని యంగ్ హీరో నాగచైతన్య ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం విక్టరీ వెంకటేష్‌తో కలిసి 'వెంకీ మామ' సినిమా చేస్తున్న నాగచైతన్య ఇటీవలె డైరెక్టర్ శేఖర్ కమ్ముల సినిమాను ప్రారంభించాడు. సాయిపల్లవి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.

మరోవైపు 'ఆర్ఎక్స్100' దర్శకుడు అజయ్ భూపతి చెప్పిన కథకు కూడా నాగచైతన్య పచ్చజెండా ఊపినట్టు సమాచారం. తాజాగా మరో సినిమాకు నాగచైతన్య ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. దిల్ రాజు నిర్మాణంలో నూతన దర్శకుడు శశి రూపొందించబోయే సినిమాకు కూడా నాగచైతన్య గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాడట. రష్మికా మందన్నా ఈ సినిమాలో హీరోయిన్ అని తెలుస్తోంది. ఈ సినిమాకు 'అదే నువ్వు.. అదే నేను' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం. అలాగే దర్శకుడు కల్యాణ్ కృష్ణ రూపొందించబోయే 'బంగార్రాజు'లో నాగార్జునతో కలిసి నటించబోతున్నాడు. ఇలా, వరుస సినిమాలతో నాగచైతన్య ఫుల్ బిజీగా ఉన్నాడు.

## అజయ్ భూపతితో రామ్?

'ఇస్మార్ట్ శంకర్' విజయంతో ఫామ్‌లోకి వచ్చిన రామ్ తన తర్వాతి సినిమా విషయంలో ఆచితూచి అడుగులేస్తున్నాడు. ఇప్పటివరకు తన తర్వాతి సినిమా గురించి ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. అయితే తాజా సమాచారం ప్రకారం 'ఆర్ఎక్స్100' దర్శకుడు అజయ్ భూపతికి రామ్ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది.

'మహాసముద్రం' సినిమా తెరకెక్కించాలని అజయ్ భావించాడు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్టు ఆలస్యమవుతోంది. ఈ సమయంలో భవ్య క్రియేషన్స్ సంస్థ నుంచి అజయ్‌కు ఆఫర్ వచ్చిందట. రామ్ కథానాయకుడిగా సినిమా రూపొందించేందుకు రంగం సిద్ధమవుతోందట. ప్రస్తుతం కథా చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడి కాబోతున్నట్టు తెలుస్తోంది.

# సెట్స్ పైకి కీర్తి సురేష్ మిస్టరీ థ్రిల్లర్ మూవీ



గత ఏడాది ఇటు తెలుగు, అటు తమిళంలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించిన కీర్తి సురేష్ ఈ ఏడాది ఒక్క సినిమాతోను పలకరించలేదు. కాకపోతే ఆమె నటిస్తున్న పలు ప్రాజెక్టులు మాత్రం సెట్స్‌పై ఉన్నాయి. అయితే ఇటీవల విడుదలైన మన్మథుడు 2 చిత్రంలో గెస్ట్ రోల్‌తోనే సరిపెట్టుకున్న కీర్తి మిస్

ఇండియా అనే ఫీమేల్ సెంట్రిక్ చిత్రంలో నటిస్తుంది. దీంతో పాటు హిందీ, తమిళంలోను సినిమాలు చేస్తుంది కీర్తి సురేష్. దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు నిర్మిస్తున్న ఉమెన్ సెంట్రిక్ చిత్రంలో కీర్తి సురేష్ ప్రధాన పాత్ర పోషించనుండగా, ఈ చిత్రం రీసెంట్‌గా సెట్స్‌పైకి వెళ్ళింది. కీర్తి 24వ చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమాకి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తెచ్చే ప్రణాళికలు వేస్తున్నారు.

## బాస్కెట్ బాల్ ప్లేయర్‌గా అంజలి

రెండేళ్లుగా హారర్ మూవీస్‌తో ప్రేక్షకులను భయపెట్టడానికే ఆసక్తి చూపించారు నటి అంజలి. ఈ రూట్‌కి కాస్త బ్రేక్ ఇచ్చి ప్రేక్షకులను నవ్వించాలని నిర్ణయించుకున్నారు. వినోద ప్రధానంగా సాగే ఓ చిత్రంలో నటించడానికి అంగీకరించారామె. ఈ చిత్రానికి కృష్ణన్ జయరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ సినిమాకి సంబంధించిన ఎక్కువ శాతం షూటింగ్ హిల్ స్టేషన్ నేపథ్యంలో జరుగుతుంది. ఓ ఆసక్తికర విశేషం ఏంటంటే.. ఈ సినిమాలో బాస్కెట్ బాల్ ప్లేయర్ కమ్ కోచ్‌గా నటిస్తున్నారు అంజలి. ఈ పాత్ర కోసం ఆమె బాస్కెట్ బాల్‌లో శిక్షణ తీసుకున్నారు. అంజలిని లవ్ బాస్కెట్‌లో పడేయాలనుకునే పాత్రల్లో యోగిబాబు, రమర్ నటిస్తున్నారు. 'ఫ్యాంటసీ కామిక్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. ప్రేక్షకులను మరో ప్రపంచంలోకి తీసుకెళతాం' అన్నారు కృష్ణన్.

# ఉమ్మడి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం

### ఊపిరి పీల్చుకున్న పోలీసులు
### బాసర బ్రిడ్జి వద్ద బారులు తీరిన వాహనాలు

ఆదిలాబాద్,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గణేశ్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిసాయి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. గత పక్షం రోజులుగా అలుపెరుగక గస్తీ కాసిన పోలీసులు నిమజ్జనం పూర్తి కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్,భైంసా, ఆదిలాబాద్, బోథ్, బాసర, మంచిర్యాల, తదితర ప్రాంతాల్లో నిమజ్జనం సజావుగా సాగింది. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. నిర్మల్‌లో గణేశ్ శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. పట్టణంలోని బుధవార్‌పేట్ వినాయక మండపం వద్ద రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, న్యాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శశిధర్ రాజు, నిర్మల్ ఏఎంసీ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మారుగొండ రాము, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనం సందర్భంగా నిర్మల్ జిల్లా బాసర వద్ద గల గోదావరి వంతెనపై ట్రాఫిక్ ఆంక్షలు విధించినా భారీగా గణేశ్‌లను తరలించడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. బాసర నుంచి నిజామాబాద్ వైపు ఎలాంటి వాహనాలకు అనుమతి లేదని తెలిపారు. బాసర సమీపాన బీదిరెల్లి గ్రామం నుంచి మహారాష్ట్రలోని ధర్మాబాద్, కందకుర్తి, నవీపేట మీదుగా నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలను దారి మళ్లీస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్ పట్టణంతో పాటు చుట్టూ పక్కల జిల్లాల నుంచి, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున వంతెనపై నుంచి గోదావరిలో గణపతులను నిమజ్జనం చేస్తారు. ఈనందర్భంగా వంతెనపై గంటల తరబడి నిమజ్జన కార్యక్రమాలు కొనసాగనుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో ప్రతీ సంవత్సరంలాగే ఈఏడాది కూడా అధికారులు ఆంక్షలు విధించినట్లు తెలిపారు. అయినా భారీగా వాహనాలు తరలి రావడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది.

శుక్రవారం సాయంత్రం వరకు పెద్దఎత్తున వినాయక నిమజ్జనం కొనసాగనుంది. ప్రతీయేటా 500-700 వరకు వినాయక ప్రతిమలు బాసర వద్ద నిమజ్జన చేస్తారు. ఈసారి కూడా గత అంచనాల తోనే అధికారులు ఏర్పాట్లు చేశారు. వంతెనపై లైట్లు, క్రేన్లను ఏర్పాటు చేశారు. ఇకపోతే నిర్మల్ జిల్లా భోసిలో వెలిసిన వరసిద్ధి కర్ర వినాయకుడిని గురువారం వైభవోపేతంగా నిమజ్జనం నిర్వహించారు. కర్ర వినాయకుడిని నిమజ్జనం చేయకుండా చిన్న వినాయకుడిని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వరసిద్ధి వినాయకుడి శోభాయాత్రలో అశేష భక్తజనం పాల్గొంది.

# నేడు మెగా లోక్ అదాలత్

కొత్తగూడెం,సెప్టెంబర్13 (ఆర్ఎన్ఎ): లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ శనివారం మెగా లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్లు అదనపు సీనియర్ సివిల్ జడ్జి జి.శ్రీనివాస్ తెలిపారు. కొత్తగూడెం కోర్టుల భవన సముదాయంలో వీటిని నిర్వహిస్తారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసుల వివరాలు సంబంధిత పోలీస్‌స్టేషన్ వారీగా సమీక్షించారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులతో సహా మనోవర్తి కేసులు, గృహ హింస కేసులు, మోటార్ ప్రమాద బాధితుల కేసులు, సివిల్ కేసులు, బ్యాంకులకు సంబంధించిన ప్రీ లిటిగేషన్ కేసులు ఈ మెగా లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకొని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పకడ్బందీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు

### -గ్రామాల్లో నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలి: జడ్పీ అధికారి

ఆదిలాబాద్,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): గ్రామాల్లో 30 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎస్.కిషన్ అన్నారు. అధికారులు తమకు సూచించిన మేరకు కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు రోజూ గ్రామాలను సందర్శించాలన్నారు. 30 రోజుల ప్రణాళికలో రోజువారి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వివరాలను నిత్యం సాయంత్రం సంబంధిత మండలాల ప్రత్యేకాధికారులకు నివేదించాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు జిల్లా అధికారులకు నివేదించాలన్నారు. గ్రామస్థాయి ప్రత్యేకాధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు ఆయా మండలాల్లో ప్రణాళిక అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ 30 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. గ్రామాలలో 30 రోజుల కార్యాచరణ ప్రణాళిక చేసిన పనులను అడిగి తెలసుకున్నారు. గ్రామాల్లో రోజువారీ కార్యక్రమాల తీరుపై ఆరా తీశారు. ముఖ్యంగా చెత్తను డంపింగ్ యార్డుల్లో వేసేలా చూడాలని అధికారులకు చెప్పారు. శ్మశాన వాటికల నిర్మా ణాల్లో ఎలాంటి సమస్యలున్నా వాటిని పరిష్కరిం చాలన్నారు. గ్రామంలో అన్ని కుటుంబాలు మరుగుదొడ్ల నిర్మించుకొని వాటిని వినియోగించే లా అవగాహన కల్పించాలన్నారు. హరితహారంలో భాగంగా మొక్కలను ప్రభుత్వ ఖాళీ ప్రదేశాల్లో నాటేలా చూడాలన్నారు. గ్రామంలో ఒక ఆదర్శ గృహాన్ని ఏర్పాటు చేసి గ్రామస్తులకు దానిని మోడల్‌గా చూపించాలన్నారు. 30 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రోజువారి కార్యక్రమాలను తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఆఖరు వరకు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అధికారులకు చెప్పారు. ప్రజలను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి వారికి అవగాహన కల్పించాలన్నారు.

# జిల్లాల్లో కొనసాగుతున్న ప్రత్యేక కార్యక్రమాలు

### చురుకుగా పాల్గొంటున్న ప్రజాప్రతినిధులు
### ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్న కలెక్టర్

జనగామ,సెప్టెంబర్13 (నేటినిజం ప్రతినిధి) గ్రామాల్లో జరగుతున్న పనులను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పర్యటించి అభివృద్ధి ప్రణాళిక పనులను పరిశీలించారు. పచ్చదనం, పారిశుధ్యం, కనీస మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 30 రోజుల అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అధికారులు, ప్రజాప్రతినిధుల బృందాల పర్యటనతో పల్లెల్లో ప్రగతి జాతర సాగుతోంది. 30 రోజుల్లో గ్రామాభివృద్ధికి గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల బృందాలు విస్తృతంగా పర్యటించాయి. గ్రామ గ్రామాన వీధులు, వార్డుల్లో గ్రామ ప్రత్యేక అధికారి నేతృత్వంలో గ్రామ కార్యదర్శి, జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీలు, ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, కోఆప్షన్ సభ్యులు పర్యటించి పాడుబడిన బావులు, శిథిలమైన ఇండ్లు, ఎక్కడెక్కడ ఎలాంటి పనులు అవసరమో పరిశీలించి అభివృద్ధి ప్రణాళికలో ప్రతిపాదించి బ్జడెట్ కేటాయించాలి. పలు గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళిక ప్రతిపాదనల్లో సర్పంచులు, ఎంపీటీసీలు కలిసి సమష్టి నిర్ణయాలతో అభివృద్ధి కార్యాచరణ రూపొందించారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు స్వయంగా పారిశుద్ధ్య పనుల్లో పాల్గొంటున్నారు. గ్రామాల్లో మురికి తుమ్మ చెట్లు, శిథిలమైన ఇండ్లను యంత్రాలతో తొలగించారు. ఏ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.. గ్రామాల్లో వీధిలైట్లు వెలుగుతున్నాయా? లేదా? ప్రమాదకరంగా ఇనుప విద్యుత్ స్తంభాలు ఎక్కడెక్కడ ఉన్నాయి? వంటి అంశాలను వార్డుల్లో పర్యటిస్తున్న బృందాలు పరిశీలించి సంబంధిత శాఖల ఇంజినీరింగ్ అధికారులతో ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు. వేలాడే కరంటు తీగలను గుర్తించి సరిచేయడం, పొడవాటి కట్టెలు, ఇనుప స్తంభాలను తొలగించి సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయడం వంటి పనులు కొనసాగుతున్నాయి. ఇక హరితహారంలో భాగంగా విలేజ్ నర్సరీని ఏర్పాటుచేయడం, గ్రామాల్లో వీధివీధిలో విరివిగా మొక్కలు నాటి వాటికి నీళ్లు పోసి రక్షించడం, పెట్టిన మొక్కలన్నీ చెట్లుగా ఎదిగే వరకు బాధ్యత తీసుకోవడం, ప్రతీ ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేసి యజమానులు, రైతులతో మాట్లాడి పెద్దఎత్తున చింత మొక్కలు సరఫరా చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. పల్లె పాలనను గాడిలో పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం మేరకు రూపొందించిన కొత్త చట్టం ప్రకారం ఇకపై పంచాయతీల్లో భిన్నమైన మార్పులు, చేర్పులతో గ్రామీణ పాలనపై పర్యవేక్షణ పెరగడంతోపాటు సమస్యల పరిష్కారానికి సులువైన మార్గం ఏర్పడి పల్లె పరిపాలన పరుగులు పెట్టనుంది.

# ఐనాపూర్‌లో నేడు గీతాహోమం

## గీతాపరిమళం వెదజల్లేందుకు అరుదైన ప్రయత్నం

సిద్దిపేట,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఐనాపూర్‌లో 14న గీతాయజ్ఞం నిర్వహించాలని సంకల్పించారు. అందుకు గ్రామంలోని జడ్పీఎస్ఎస్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. ధార్మిక కార్యక్రమానికి వేదపండితులు హాజరుకానున్నారు. యజ్ఞానికి సంబంధించి ఇతరుల నుంచి పైసా కూడా ఆశ్రయించకుండా స్వతహాగానే వెచ్చిస్తున్నారు. ధార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతున్నారు. ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీత మానవ ప్రవర్తన నియమావళికి అద్దం పడుతుందని యజ్ఞ నిర్వాహకుడు గట్టు వేణుగోపాలకృష్ణమూర్తి అన్నారు. ఏ సమస్య వచ్చినా భగవద్గీత పఠిస్తే పరిష్కారమవుతుంది. కురుక్షేత్ర సంగ్రామంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి ఉపదేశించిన 18 అధ్యాయాల భగవద్గీతలో 700 శ్లోకాలుంటాయి. ఒక్కో శ్లోకం ఒక్కో అనుభూతిని, అర్థాన్నిస్తూ మానవుడిని సక్రమమార్గంలో పయనింపజేస్తాయి. తెలంగాణలోని పల్లెల్లో గీతాయజ్ఞాలు నిర్వహించాలన్న తన తండ్రి కోరిక మేరకు ఐనాపూర్‌లో యజ్ఞం చేపడుతున్నట్లు చెప్పారు. పల్లెల్లోనూ గీతా పరిమళాన్ని వెదజల్లేందుకు గీతాయజ్ఞానికి గట్టు కుటుంబీకులు పాటుపడటం ఆదర్శనీయం. ప్రతిఒక్కరిలోనూ ధార్మిక, సత్ప్రవర్తన అలవర్చేందుకు చేపడుతున్న గీతాయజ్ఞంలో పాల్గొని విజయవంతం చేయాలని పలువురు కోరారు. ప్రాశస్త్యం కలిగిన భగవద్గీతను పల్లెలో ప్రతిధ్వనింపజేసేందుకు గట్టు కుటుంబం పాటుపడుతోంది. భగవద్గీత ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేయాలన్న తలంపుతో అమెరికాలో గీతాస్థూపం ఏర్పాటుచేసిన ఓ ధార్మిక కుటుంబం పల్లెల్లోనూ ప్రతీఒక్కరిలో గీతాపరిమళాన్ని వెదజల్లేందుకు గీతాయజ్ఞాన్ని నిర్వహించేందుకు సంకల్పించింది. ఇందుకు కొమురవెల్లి మండలం, అయినాపూర్ గ్రామం వేదిక కాబోతుంది.

గీతాయజ్ఞానికి సంబంధించి సంధాన కర్త బీ.వెంకటేశ్ పలు వివరాలను వెల్లడించారు.జనగామ జిల్లా, లింగాలఘణపురం మండలం, జీడికల్ గ్రామానికి చెందిన గట్టు వెంకటాచార్యులు వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయుడు. 1978 నుంచి 1985 వరకు ఉమ్మడి చేర్యాల మండలంలోని ఐనాపూర్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ఆయనకు ముగ్గురు కుమారులు గట్టు కేశవమూర్తి, గట్టు రంగమూర్తి, గట్టు వేణుగోపాలకృష్ణమూర్తి ఉన్నారు. పాఠశాలలో పనిచేసినన్నాళ్లు స్థానికంగా నివసించడంతో గ్రామస్థులతో అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు. చిన్నకుమారుడు వేణుగోపాలకృష్ణమూర్తి అయినాపూర్ జడ్పీఎస్ఎస్‌లో చదువుకున్నాడు. ఉన్నత చదువులు పూర్తిచేసిన అనంతరం చినజీయర్‌స్వామి వద్ద శిష్యరికం పొందారు. వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. అక్కడి తెలుగువారందరి సహకారంతో వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించారు. ఆ గుడికి ప్రధాన అర్చకునిగా పనిచేస్తున్నారు. అదే ఆలయంలో భగవద్గీతలోని 700 శ్లోకాలను హిందీ, ఇంగ్లీష్, సంస్కృతంలో లిఖింపజేసి శ్రీకృష్ణుడి విగ్రహంతోపాటు స్థూపాన్ని ఏర్పాటు చేయించారు. ప్రతీ సంవత్సరం గీతా హోమాలు చేస్తూనే ఉన్నారు. రెండేళ్ల క్రితం గట్టు వెంకటాచార్యులు మరణించారు. ఆయన కోరిక, సూచన మేరకు తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో గీతా యజ్ఞాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు.

# వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

మెదక్,సెప్టెంబర్13(నేటినిజం ప్రతినిధి): జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు రిజర్వేషన్లు వర్తింపజేయడంతోనే ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ పథకాల్లో న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు సామాజిక న్యాయం దక్కుతుందని అన్నారు.

అంబేడ్కర్ ఆశయలకు అనుగుణం గా ప్రభుత్వ పెద్దలు పనిచేసి రిజర్వేషన్లకు మోక్షం కలగించాలని అన్నారు. దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద క్రిష్ణమాదిగ చేపడుతున్న ఉద్యమాలతో కవులు, కళాకారులకు గుర్తింపు లభించిందన్నారు. ఏబీసీడీ వర్గీకరణతో మాలలకు ఒకింత న్యాయమే జరుగుతుందన్నారు. మాదిగల హక్కుల సాధన కోసం చేస్తున్న ఉద్యమ స్ఫూర్తితో గిరిజన, మైనార్టీ, వెనకబడిన తరగతులు వర్గీకరణకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

అంబేద్కరిజాన్ని విస్తరించడమంటే న్యాయం చేయడమని అన్నారు. అంబేద్కర్ అందించిన విజ్ఞానాన్ని అందరికీ పంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# విమోచనపై వివక్ష తగదు

మెదక్,సెప్టెంబర్13(నేటినిజం ప్రతినిధి) 17న విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బిజెపి జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమన్నారు.

స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం ఎందరో త్యాగధనులు అమరులయ్యారని, వారిని స్మరించుకోవడం మన బాధ్యతని, అందుకే సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు

. నాటి కేంద్ర హోంమంత్రి సర్దార్‌పటేల్ చొరవతోనే హైదరాబాద్ భారతదేశంలో విలీనమైందన్నారు. ఇంతటి కీలక పరిణామం చోటుచేసుకోవడానికి తమ ప్రాణాలను త్యాగం చేసిన వారికి నివాళి అర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తుచేశారు. మజ్లిస్ పార్టీకి కీలు బొమ్మలుగా మారిన గత ప్రభుత్వాలు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పట్టించుకోలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం అవతరించిన తర్వాత కూడా తెరాస ప్రభుత్వం అదే బాటలో వెళ్లడం దురదృష్ట కరమన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.